జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 27 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 80 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 29:13:24 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 28:09:21 వరకు కరణంతైతిల - 16:49:06 వరకు, గర - 29:13:24 వరకు పక్షంశుక్ల యోగంవజ్ర - 27:14:28 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వాహనదారులపై మళ్లీ పిడుగు

**సీఎన్‌జీ ధరలు పెంచిన కేంద్రం**

**వరుసగా నాలుగోసారి పెరిగిన ధరలు**

న్యూఢిల్లీ,మే26(ప్రజాజ్యోతి): కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచింది. కిలో సీఎన్‌జీపై రూ.2 పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుంచే

మిగతా1 2లో..

## గవర్నర్‌ను కలిసిన టీఆర్ఎస్ అధినేత కవిత

**వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని వినతి**

హైదరాబాద్,మే 26 (ప్రజాజ్యోతి): ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు

మిగతా 2లో..

## దేశంలో అసహజ జనాభా మార్పు

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,మే26(ప్రజాజ్యోతి): అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత

మిగతా 12లో..



## ఇంటింటి సర్వేతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

### సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు

### భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

# అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించాము. ఇంటింటి సర్వే ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరినీ ఈ పథకంలో భాగస్వాములను చేస్తాము. సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లను అతికించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించాము.

- భట్టి విక్రమార్క

హైదరాబాద్,మే26(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది.

మిగతా 2లో..

## చొరబాటు దారులూ పారిపోండి

- వెళ్లగొట్టక ముందే పారిపోతే మంచిది
- జైల్లో పెట్టి తిండి పెట్టేది లేదు
- బంగ్లాదేశ్ వలసదారులకు సీఎం సువేందు హెచ్చరిక
- సరిహద్దుల వద్దకు చేరుకుంటున్న అక్రమ వసలదారులు



కోల్‌కతా,మే26(ప్రజాజ్యోతి): పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని అక్రమవలసదారుల పై సువేందు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీయులను వారి స్వదేశానికి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీఎం బెంగాల్ సీఎం సువేందు అధికారి చొరబాటుదారులకు తీవ్ర హెచ్చరికలు

మిగతా 12లో..

# తెలంగాణలో అవినీతి రాజ్యం

### అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్

శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్

సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్,మే26(ప్రజాజ్యోతి): తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూములు ఆక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు స్మకమా÷–÷–లు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్పజెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా?

మిగతా 2లో..



# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన

నగరంలో మంచినీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపణ

హైదరాబాద్,మే 26 (ప్రజాజ్యోతి): కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు.

మిగతా 2లో..

## ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్,మే26(ప్రజాజ్యోతి): ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు.

మిగతా 12లో..

# దేశవ్యాప్తంగా అజ్ఞాతంలో మరో 47 మంది మావోలు



- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కేవలం నలుగురే
- గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి
- మావోలకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పిలుపు
- పోలీసులకు లొంగిన మావోలకు చెక్కులు అందచేత

హైదరాబాద్,మే26(ప్రజాజ్యోతి): మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ పని చేశారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

మిగతా 2లో..

## అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి

సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు



హైదరాబాద్,మే26(ప్రజాజ్యోతి): భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల

మిగతా 2లో..

# సంపాదకీయం


## చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి!

ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు. గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జంగ్÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై-రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి



జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఏఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ పక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ పక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ పక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా



మొదటిపేజీ తరువాయి..

ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అవినీతి రాజ్యం



మొదటిపేజీ తరువాయి..

కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో - సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.



# దేశవ్యాప్తంగా అజ్ఞాతంలో మరో 47 మంది మావోలు




మొదటిపేజీ తరువాయి..

మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ. 25 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున డీజీపీ చెక్కులు అందజేశారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణాకి చెందిన వారు ముగ్గురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. మొత్తం 334 ఆయుధాలతో వీరంతా తెలంగాణా పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా వారికి డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.




2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు అందజేశారు. దీంతో దేశంలో దాదాపుగా మావోయిస్టు పార్టీ ప్రాబల్యం దాదాపుగా తగ్గిపోయింది.

# మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్ఎంసి విభజన



మొదటిపేజీ తరువాయి..

మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని విశ్వనగరంగా బీజేపీ మాత్రమే మార్చగలదని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతి రహితమైన పరిపాలనను బీజేపీ మాత్రమే అందిస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## వాహనదారులపై మళ్లీ పిడుగు

మొదటిపేజీ తరువాయి..

అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో ఢిల్లీలో సీఎన్‌జీ ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సీఎన్‌జీ ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా.. అనంతరం రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సీఎన్‌జీ ధరలు పెరిగినట్లయ్యింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదేపదే ప్రకటించిన కేంద్రం.. ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం నాడు పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

## గవర్నర్‌ను కలిసిన టీఆర్ఎస్ అధినేత కవిత

మొదటిపేజీ తరువాయి..

కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన



భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.

## శివరాజ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

### ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ
### వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు

న్యూఢిల్లీ,మే 26 (ప్రజాజ్యోతి): కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

**LOST OF CERTIFICATE**

This is to inform that Muddapuram Abhishek Goud S/o. M. Srinivas Goud, 9-191/1A, Ayodhya Nagar, Quthbullapur, Medchal Dist - 55.The above has lost his original SSC - Memorandum of Marks certificate issued by Board of Secondary Education, Telangana, passed in March' 2018. With the certificate bearing Roll No. 1821134848 of St. Anthony's High School, Jeedimetla. If anyone finds it may return the same to below mentioned.

Sd/-
Muddapuram Abhishek Goud
8374755778

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఆడే గజేందర్



నేరడిగొండ, మే 26 (ప్రజాజ్యోతి) : పేద ప్రజలకు అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 5,34,800/- విలువైన చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.నేరడిగొండ మండలం:సయ్యద్ రజిఒద్దీన్‌కు రూ. 25,500, చౌపడే శిల్పకు రూ. 17,500, సింధం లక్ష్మీకి రూ. 44,000, నజ్రిన్‌కు రూ. 18,500, లక్కవతుల గంగమణికి రూ. 41,500, అత్తం లక్ష్మీకి రూ. 15,000, కైలాస బాయికి రూ. 14,000, భూమగౌడ్‌కు రూ. 45,500, కట్కం లక్ష్మీకి రూ. 29,500, జ్ఞానేశ్వర్‌కు రూ. 28,500 చెక్కులను అందజేశారు. మడవి శ్రీకాంత్‌కు రూ. 40,000, మల్లేష్‌కు రూ. 30,000. సగ్గిడి రంజిత్‌కు రూ. 60,000. దివ్య జ్యోతికి రూ. 22,500.,భీంపూర్ మండలం రమేష్‌కు రూ. 55,000 చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరికొండ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొడ్డు దత్త్రత్రి, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఏలేటి మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీరామోజీ నారాయణ, ఆత్రం నగేష్, మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కన్వీనర్ అనుపట్ల సంజీవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, బ్లాక్ ఆత్మ డైరెక్టర్ అందు సింగ్, బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి ఎండీ సద్దాం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏరెకరీ ఆడేళ్లు, చంద్ర విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గింజను కొంటా నన్న హామీని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి

**– సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు,భాజపా పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్ర రావు డిమాండ్**



మే 25 సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రతినిధి ప్రజాజ్యోతి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు, బిజెపి పార్టీ నాయకులు,ఎంపీలు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కలిసి బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్ర రావు వికారాబాద్ జిల్లా పరిగి నియోజక వర్గంలోని కుల్కచర్ల, గజ్వేల్ పట్టణంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన హామీని నిలబెట్టు కోవాలని అన్నారు. ప్రతి గింజను కొంటానని వరంగల్ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి యాసంగిలో ఇప్పటివరకు సగం వడ్లని కూడా సేకరించకపోవడం దారుణమని అన్నారు. భారతీయ జనతా పార్టీ రైతులకు అండగా నిలిచి ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం చేపడు తుందని తెలిపారు. సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడు తూ... వారం రోజుల్లో రుతుపవనాలు రానున్న సందర్భంగా 35 శాతం మాత్రమే వడ్ల కొనుగోళ్లు పూర్తయ్యాయని, వర్షాలు రాగానే రైతులు తక్కువ ధరకు వడ్లను దళారులకు అమ్ముకోవాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపిం చారు.కేంద్రం మద్దతు ధర ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లను సజావుగా జరిపించలేని అసమర్థ స్థితికి చేరుకుందని అన్నారు. ప్రతి జిల్లాకు ఇన్చార్జ్ మంత్రి ఉన్నారని, జిల్లా ఇన్చార్జి మంత్రులు వారం రోజులు తమతమ జిల్లాల్లో ఉండి వడ్ల కొనుగోళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసన మండలి పక్షనేత,ఎవిఎన్ రెడ్డి,పార్లమెంటు సభ్యులు డి.కె.అరుణ,ఈటెల రాజేందర్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రఘునందన్ రావు, శాసన సభ్యులు రామా రావు పాటిల్, పైడి రాకేష్ రెడ్డి, కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, శాసన మండలి సభ్యులు అంజి రెడ్డి,మల్క కొమురయ్య,రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలకు పోషకాహార కిట్లను పంపిణీ చేసిన సర్పంచ్ భక్తు రాంచందర్



మే 25, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి : బికొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియో జకవర్గంలోని పెంచికల్పేట్ మండలం ఎల్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ భక్తు రామచంద్ర ఆధ్వర్యంలో

అంగన్‌వాడీ కేంద్రం ద్వారా బాలికలకు పోష కాహార కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ భక్తు రాంచందర్ మాట్లాడుతూ....గ్రామంలోని బాలికలు అదేవిధం గా మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారా న్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్న వయస్సు నుంచే సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంత మైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.అంగన్‌వాడీ సిబ్బంది కూడా పోషకా హార ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు వివరించి, ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ కార్యక్రమా లను అందరికీ చేరవేయా లని కోరారు.ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్లు,మహిళలు, యువతులు పాల్గొన్నారు.

### జిల్లాలోని రెండు సబ్ డివిజన్లలో

# కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహణ







**– పత్రాలు లేని 135 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు, ఒక ఆటో స్వాధీనం**

**– ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని పోలీసుల సూచన**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 26, (ప్రజాజ్యోతి) : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు నిర్మల్ జిల్లాలోని రెండు సబ్ డివిజన్లలో నిర్మల్,భైంసా సబ్ డివిజన్లలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భైంసా సబ్ డివిజన్ లోని భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ బూరి గ్రామంలో, నిర్మల్ సబ్ డివిజన్ పెంబి మండలంలోని బావాపూర్ (ఆర్) గ్రామాల్లో, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా గ్రామ ప్రజలతో సమావేశమై గ్రామ భద్రత, నేరాల నివారణ, యువత భవిష్యత్తుపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 135 ద్విచక్ర వాహనాలను, రెండు కార్లను, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతే కాకుండా వాహనాలకు సంబంధించిన పూర్తి సరైన పత్రాలు కలిగి ఉండాలని ప్రజలకు సూచించడం జరిగింది. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు తీసుకుంటూ మొత్తం పెండింగ్ లో 105 చలాన్లు వసూలు చేసి, చలాన్లకు సంబంధించి మొత్తం 18,275 రూపాయల నగదు వసూలు చేయబడింది. ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి పూర్తిగా వివరించి, ప్రతి ఒక్క వాహన దారుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలపడం జరిగింది. అంతే కాకుండా గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటు మరియు వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి సామాజిక దుష్ప్రవర్తనలపై ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఆస్తి సంబంధిత నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ డీఎస్పీ, భైంసా ఏఎస్పీ, పోలీస్ అధికారులు, గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి సామాజిక దుష్ప్రవర్తనలపై ప్రజలకు వివరించారు. ఆస్తి సంబంధిత నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్,భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్,భైంసా రూరల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వెంట వెంటనే పూర్తి చేయాలి







**– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 26, (ప్రజాజ్యోతి) : జిల్లాలో ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా, నిరంతరాయంగా పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మణచందా మండలంలోని తిరుపల్లి గ్రామంలోని గోదామును కలెక్టర్ సందర్శించి, ట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వెంట వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గోదాం మొత్తం నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు నిల్వ చేసిన ధాన్యం పరిమాణం, అన్లోడింగ్ కోసం వేచి ఉన్న ట్రాక్టర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్యపై ఆరా తీసి, అవసరమైతే మరింత మంది హమాలీలను నియమించి అన్లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. హమాలీలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుట్టపక్క తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్





**: ప్రజల చెంతకు పోలీస్ అధికారులు**

సోనాల, మే 26 (ప్రజాజ్యోతి) : సోనాల మండలంలోని గుట్టపక్క తండా గ్రామంలో మంగళవారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్ ఆధ్వర్యంలో బోథ్ సిఐ డి.గురుస్వామి, ఎస్ఐ వి.పురుషోత్తం సమక్షంలో విస్తృతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 06:00 గంటల నుండి 09:00 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాహనాల తనిఖీలు చేపట్టగా 2 ఆటోలు, 28 ద్విచక్ర వాహనాలను పరిశీలించారు. అందులో నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 4 బైకులను గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా నార్కోటిక్ జాగిలం రోమా తనిఖీలు నిర్వహించగా అందులో రాథోడ్ న్యాల్ సింగ్ అనే నిందితుడి వద్ద నుండి 120 గ్రాముల గంజాయిని జాగిలం గుర్తించింది, వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకుని, బోథ్ పోలీస్ స్టేషన్లో చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇక ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పెండింగ్ లో ఉన్న 15 వాహనాల చలానాల ద్వారా రూ.16,750 జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఇంద్రవర్ధన్, బోథ్ సీఐ గురుస్వామి ఆధ్వర్యంలో బోథ్ ఎస్ఐ పురుషోత్తం, నేరడిగొండ, బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు, క్యుఆర్టీ, సివిల్ హెడ్ కానిస్టేబుళ్లు, బీడీ బృందం పాల్గొన్నారు.

## "బీసీలను అవమానిస్తావా ఖబడ్దార్ పొంగిలేటి



మంచిర్యాలరూరల్ మే26(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాజకీయాల్లో బీసీల ఆత్మగౌరవం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలి పై చర్చనీయాంశమైంది.అధికార అహంకారంతో బీసీ మంత్రులనే బహిరంగంగా అవమానించే పరిస్థితులు ఏర్పడటం తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది.మంత్రి పొంగులేటి వ్యవహారశైలి ఇప్పుడు బీసీ సమాజంలో అసంతృప్తిని రగిలిస్తోంది. తోటి మంత్రుల పట్లే గౌరవం లేని నాయకత్వం సామాన్య ప్రజల పట్ల ఎంత న్యాయం చేస్తుందనే ప్రశ్న ప్రతి బీసీ యువకుల మనసులో మెదులుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు కేవలం పదవులు ఇచ్చి,గౌరవం మాత్రం దూరం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అగ్రవర్ణ రాజకీయ అహంకారంతో బీసీ నాయకత్వాన్ని అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాజకీయ వర్గాలు చర్చిస్తున్నాయి. ఇలాంటి అవమానాలు ఎదురైనా కొందరు బీసీ నాయకులు పదవుల కోసం మౌనం పాటించడం మరింత బాధాకరం.బీసీల ఆత్మగౌరవం కంటే కుర్చీలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.బీసీ సమాజాన్ని తక్కువగా చూసే నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ హెచ్చరిస్తోంది. మంత్రి పొంగులేటి వెంటనే బీసీ మంత్రులకు,బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో బీసీ సంఘాలు, బహుజన శక్తులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు మహేష్ వర్మ స్పష్టం చేసారు.

## బీసీ నాయకులను అవమానించడం తగదు

**– మంత్రి వాకిటి శ్రీహరిపై జరిగిన ఘటనను ఖండిస్తున్నాం**

**– బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్**



మంచిర్యాల, 26, మే (ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో బీసీ నాయకులపై జరుగుతున్న అవమానకర వైఖరిని ఇకపై సహించ బోమని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ హెచ్చరించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న బీసీ నాయకుడు, మంత్రి వాకిటి శ్రీహరిపై సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రదర్శించిన అహంకార పూరిత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో అన్నారు. రాష్ట్రంలో అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణి ఇంకా కొనసాగుతూనే ఉందనడానికి తాజా పరిణామాలే నిదర్శనమని అన్నారు. బీసీల అభ్యున్నతి కోసం పని చేస్తున్నామని చెప్పుకుం టున్న కాంగ్రెస్ పార్టీలోనే బీసీ నాయకులకు అడుగడుగునా అవమానాలు జరుగుతున్నా యని విమర్శించారు. పేరుకే బీసీ మంత్రులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ వ్యవస్థలో ఆధిపత్య కులాల ప్రాబల్యమే కొనసాగుతోందని ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో 50 శాతానికి పైగా జనాభా కలిగిన బీసీ వర్గాలకు ఇప్పటికీ సరైన గౌరవం, రాజకీయ ప్రాధాన్యం దక్కకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షుడు వెంటనే స్పందించి, బీసీ నాయకుడిని అవమానించిన మంత్రిపై క్రమశిక్షణ చర్యలు తీసు కోవాలని కోరారు.బీసీలను అంతర్గతంగా అవమానిస్తూ అణగదొక్కే రాజకీయ ధోరణులను ఇకపై సహించబోమని హెచ్చరించిన నరెడ్ల శ్రీనివాస్, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలను ఏకం చేసి బీసీల ఆత్మగౌర వాన్ని కాపాడేందుకు ఉద్యమాత్మక కార్యాచరణ చేపడతామని తెలిపారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు.

## లఖంపూర్ 'జి'లో వీఓ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



నేరడిగొండ, మే 26 (ప్రజాజ్యోతి) : నేరడిగొండ మండలంలోని లఖంపూర్ (జి) గ్రామ పంచాయతీలో గ్రామ సంఘం (వీఓ) సమైక్య భవన నిర్మాణ పనులకు మంగళవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ సమైక్య భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఓ సీసీ చంద్రకళ, గ్రామ పెద్దలు సుంగు పటేల్, దేవరావు పూజారి, ఆత్రం లక్ష్మణ్, ఆత్రం గంగారాంలతో పాటు వార్డు సభ్యులు, గ్రామ సంఘం (వీఓ) సభ్యులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు చల్లని పానీయాలు అల్పాహారం పంపిణీ చేసిన సర్పంచ్ అన్నం రుక్మాబాయి, గణపతి



మే 25, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని పెంచికల్పేట్ మండలంలోని కొండపల్లి గ్రామపంచాయతీలో సోమవారం ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ అన్నం రుక్మబాయి,గణపతి ఆధ్వర్యంలో చల్లని పానీయాలు,అల్పాహారం పంపిణీ చేశారు.ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రీన్ మ్యాట్, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కూలీలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనుల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్‌కు కూలీల సమస్యలనుత్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు.కూలీల పట్ల సర్పంచ్ చూపిన శ్రద్ధకు స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి, మాజీ సర్పంచ్ పారదేశీ, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కారోబార్ శ్రీనివాస్ నాయకులు పల్లెం పురుషోత్తం,మెడే సుధాకర్ మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పెంచికల్పేట్ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ముగింపు క్రమం

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ భక్తు రాంచందర్**



మే 25, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని పెంచికల్పేట్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రామ్ చందర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్పంచ్ భక్తు రాంచందర్ విద్యార్థులకు ప్రశంస పత్రా లతో పాటుబహుమతులు అందజేశారు.ఈ సందర్భం గా సర్పంచ్ భక్తు రాంచం దర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక కార్య క్రమాల్లో కూడా పాల్గొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించా రు. సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అదేవిధంగా సామాజిక అవగాహన పెరుగుతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో పెంచికల్పేట్ సర్పంచ్ ఉస్మాన్, జెడ్పీహెచ్ఎస్ హెచ్.ఎం విజయ నిర్మల,ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**– 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ**



మంచిర్యాల, 26,మే (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 11వ డివిజన్‌లో 240 మంది డ్వాక్రా గ్రూప్ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సోదరీమణులను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు డ్వాక్రా గ్రూపుల ద్వారా బట్టలు, పంపిణీ పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల్లో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆకస్మిక తనిఖీలు

- ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలని ఆదేశం

పెబ్బేరు, మే 26 (ప్రజాజ్యోతి):
కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వస్తున్న ధాన్యం లారీలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అన్‌లోడింగ్ చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా మంగళవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల పరిధిలోని పలు రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంబాలపూర్, శ్రీరంగాపూర్, రంగాపూర్,



పెబ్బేరు ప్రాంతాల్లోని మిల్లులను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయడం, అదనపు నిల్వ స్థలాల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. రాబోయే రోజుల్లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. లారీలు ఎక్కువసేపు వేచి ఉండకుండా హమాలీల సంఖ్యను పెంచి త్వరితగతిన అన్‌లోడింగ్ పూర్తి చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. మిల్లుల ఆవరణలో గోదాములు, ఖాళీ స్థలాలను పరిశీలించి అదనపు ధాన్యం నిల్వకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం తరుగు, తూకం విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో స్థానిక తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# మే 29 నుంచి పాలిసెట్-2026 సర్టిఫికెట్ల పరిశీలన

గద్వాల మే 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్–2026 విద్యార్థుల ధృవపత్రాల పరిశీలన మే 29 నుంచి జూన్ 1వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.రామ్ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలిసెట్–2026 ప్రవేశ పరీక్షలో ర్యాంకు సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.కౌన్సిలింగ్‌కు హాజరుకావాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.మే 27 నుంచి మే 31 వరకు మీ సేవ కేంద్రాలు,ఆన్‌లైన్ సెంటర్లు లేదా సొంత కంప్యూటర్ల ద్వారా అధికారిక వెబ్‌సైట్‌లో లాగిన్ అయి తమకు అనుకూలమైన తేదీ,సమయాన్ని ఎంపిక చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ ధృవపత్రాలతో పాటు తగినన్ని జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని తెలిపారు.పాలిటెక్నిక్ హాల్ టికెట్, పాలిసెట్–2026 ర్యాంక్ కార్డు,పదో తరగతి మార్కుల మెమో,టీసీ,1వ,తరగతి నుంచి 10వ,తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు,2026 సంవత్సరానికి సంబంధించిన కుల, ఆదాయ ధృవపత్రాలు,విద్యార్థి ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలని పేర్కొన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కింద దరఖాస్తు చేసుకున్న ఓసీ అభ్యర్థులు ఈడబ్ల్యూఎస్,ఆదాయ ధృవపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సెమీకండక్టర్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్,ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ,సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర 10 కొత్త కోర్సులను ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు.ఈ కొత్త కోర్సుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 వేల అదనపు సీట్లు పెంచినట్లు తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# సాగునీటి ప్రాజెక్ట్‌లను వేగవంతంగా పూర్తి చేస్తాం

-మంత్రి జూపల్లి కృష్ణారావ్

నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రధాన భాగమైన





నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పంప్ హౌస్,ప్యాకేజీ 3 వద్ద జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు జరుగుతున్న తీరుపై అధికారులనడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి,సమస్యలు,అవాంతరాలను తొలగించడానికి ప్రాజెక్ట్ లను సందర్శించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్, నీటిపారుదల శాఖ తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు విక్రయించే దుకాణా దారుల వివరాలు సమర్పించాలి

నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించే దుకాణ యజమానులు 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన వివరాలను మండలాల వారీగా అందజేయాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు విక్రయించే దుకాణాల పేర్లు వివరాలను ఈ నెల 29 లోపు డి.ఈ.ఓ కార్యాలయానికి సమర్పించాలని గడువు అనంతరం సమర్పించిన దుకాణాదారుల పేర్లు పరిగణలోకి తీసుకోబడవని డి.ఈ.ఓ స్పష్టంచేశారు.



# ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తాం

- జూన్ తొలి వారంలో సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటన

- మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి ప్రతినిధి, మే 26 (ప్రజాజ్యోతి):
అతి త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నీటి ప్రాజెక్టులను సందర్శించి సమీక్షించనున్న





నేపథ్యంలో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఏదుల రిజర్వాయర్‌ను పరిశీలించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణలతో కలిసి పంప్‌హౌస్‌ను సందర్శించిన మంత్రి, ప్రాజెక్టు పురోగతిపై ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఎస్ఈ పార్థసారథి వివరాల ప్రకారం, శ్రీశైలం నుంచి ఎత్తిపోతల ద్వారా నార్లాపూర్ (అంజనగిరి) రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుంచి 6.55 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ఏదుల రిజర్వాయర్‌ను నింపుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించనున్నట్లు చెప్పారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రాజెక్టుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రాం సింగ్ పాటిల్, ఇరిగేషన్ ఎస్.ఈ పార్థసారథి, కార్యనిర్వహక ఇంజనీర్లు అమర్ సింగ్, రవీందర్, శ్రీనివాస్, వనపర్తి ఆర్డీఓ సుబ్రమణ్యం, కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే వరకు ఉద్యమం

- వనపర్తిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎద్దుల బండ్లతో ర్యాలీ

వనపర్తి, మే 26 (ప్రజాజ్యోతి):
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ






చైర్మన్ శివసేన రెడ్డి హెచ్చరించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రామాలయం నుంచి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి ఎద్దుల బండ్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై తీవ్రమైన భారం మోపుతోందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం 12 ఏళ్ల పరిపాలనలో ఉంటూ, లక్షల కోట్లు అప్పు చేస్తూ సామాన్య ప్రజలను నడ్డి విరిస్తున్నాడని, సామాన్య ప్రజలకు అందించాల్సిన సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు,
సామాన్య ప్రజలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ధరల పెంపు మరింత భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశ ఆర్థికాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయని, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు స్పందించడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెంపుపై ఎక్కడబడితే అక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కాంగ్రెస్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, తిరుపతయ్య, బ్రహ్మచారి, కౌన్సిలర్లు ధనలక్ష్మి , మహేశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక రేడియేషన్ థెరపీతో క్యాన్సర్‌కు సమర్థ చికిత్స

- ప్రతి రోగికి ప్రత్యేక వైద్య విధానంతో మెరుగైన ఫలితాలు సాధ్యం : డా.టి.శ్రావంతి రెడ్డి

మహబూబ్ నగర్, మే 26 (ప్రజా జ్యోతి బ్యూరో)
ప్రస్తుతం క్యాన్సర్ రోగాలకు అనేక రకాల ఆధునిక చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రోగి పరిస్థితిని బట్టి ప్రత్యేకంగా చికిత్సను నిర్ణయిస్తున్నామని డా. టి స్రవంతి రెడ్డి తెలిపారు. యశోద హాస్పిటల్స్ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. క్యాన్సర్ చికిత్సలో ప్రధాన లక్ష్యం వ్యాధిని పూర్తిగా నియంత్రించడం లేదా తగ్గించడం మాత్రమే కాకుండా, రోగి జీవన నాణ్యతను మెరుగుపరచడమని ఆమె పేర్కొన్నారు. చికిత్స వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ను తగ్గిస్తూ, అవసరమైన చికిత్సను ఖచ్చితంగా అందించడం వైద్యుల ప్రధాన బాధ్యత అని చెప్పారు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో హైలీ అడ్వాన్స్డ్ మరియు న్యూ టెక్నాలజీ ఆధారిత రేడియేషన్ మెషిన్ లను ఉపయోగిస్తున్నామని, ఇటీవల వీటిని మరింత ఆధునికంగా అప్గ్రేడ్ చేసినట్లు వెల్లడించారు. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ ఉన్న భాగాన్ని మాత్రమే టార్గెట్ చేసి చికిత్స అందించడంతో చుట్టూ ఉన్న సాధారణ కణజాలానికి నష్టం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. రేడియేషన్ థెరపీ లో ప్రెసిషన్ పెరగడంతో పాటు పోసిషనింగ్ ఎర్రర్స్ కూడా గణనీయంగా తగ్గుతున్నాయని చెప్పారు. ఆధునిక ట్రీట్మెంట్ సిస్టమ్స్ వల్ల రోగులకు మరింత సురక్షితమైన




మరియు సమర్థవంతమైన చికిత్స అందుతోందన్నారు. రోగి శరీరంలో చికిత్స సమయంలో జరిగే మార్పులను బట్టి ట్రీట్మెంట్ ప్లాన్ ను మార్చుకునే విధానాన్ని అడప్టివ్ రేడియోతెరపి అంటారని, దీని వల్ల చికిత్స ఫలితాలు మరింత మెరుగుపడుతున్నాయని వివరించారు. ఫాస్ట్ ఇమేజింగ్ టెక్నిక్ ద్వారా సింగిల్ బ్రీత్ లోనే స్కాన్ పూర్తి చేయగలుగుతున్నామని, దీనివల్ల ట్రీట్మెంట్ టైం తగ్గి రోగికి సౌకర్యం పెరుగుతోందని తెలిపారు. ప్రతి రోగికి చికిత్స విధానం వేర్వేరుగా ఉంటుందని, వైద్యుల సూచనల మేరకు మాత్రమే చికిత్స తీసుకోవాలని డా. శ్రావంతి రెడ్డి సూచించారు. ఆధునిక రేడియేషన్ థెరపీ ద్వారా క్యాన్సర్ రోగులకు మెరుగైన ఫలితాలు పొందే అవకాశాలు మరింత పెరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ రోహిత్ కుమార్, బి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందుకున్న ద్యార్థులు

-అభినదించిన అడిషనల్ ఎస్పీ వెంకరేశ్వర్లు

నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన విద్యార్థులు కె.హృతిక సాగర్,వై,మహేష్,వై.శివ లు కొరియా తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ ను సాధించారు.
జిల్లా కేంద్రంలో హై స్కూల్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన తైక్వాండో బ్లాక్ బెల్ట్ టెస్ట్ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులకు తైక్వాండో బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సర్టిఫికెట్లను అందజేసారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ సాధించిడం ఎంతో గర్వకారణమని,ఇక ముందు కూడా ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో,జాతీయస్థాయిలో జిల్లా మరిన్ని విజయాలు సాధించాలని,శిక్షణ ఇచ్చిన మాస్టర్లు స్వాతి,రవి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో
నాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ డాక్టర్.
తెప్ప శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ రవికుమార్,జిల్లా ట్రెజరర్ మాస్టర్ స్వాతి విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)
గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి చిన్ననాటి బాల్య స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బిజినపల్లి మండలం మహదేవన్ పెట్ గ్రామానికి చెందిన అనంతా రెడ్డి గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న 1995–1996 ఎస్ఎస్సి గంగారం, మహదేవన్ పెట్ బ్యాచ్ మిత్రులు అనంత రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతు సహాయంగా రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మీ కుటుంబానికి ఏ



అవసరం వచ్చినా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో మాధవి,గంగాభవాని,
ఎండి.సాదిఖ్,ఎల్.ఐ.సీ శ్రీనివాసులు,నిరంజన్, శివకుమార్,దేవుల నాయక్,సూరిబాబు,రవీందర్, జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మహమూద్,సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైయివేటు పాఠశాల పై చర్యలు తీసుకోవాలని

-డీఈఓ రమేష్ కుమార్ కు "ట్రస్మా" వినతి

నాగర్ కర్నూల్ : మే 26 : (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో కొత్తగా ప్రారంభించిన ఏషియన్ డైమండ్ స్కూల్ కి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేనప్పటికీ ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్ ఫీజు ఫ్రీ అంటు ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థుల తల్లి–దండ్రులను అయోమయానికి గురి చేస్తున్నారని ఇట్టి పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మంగళవారం డీ.ఈ.ఓ కు టస్మా ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.అనుమతి లేని ప్రైవేట్ పాఠశా



లలకి ట్రస్మా మద్దతు ఉండదుని పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడిచే పాఠశాలలకు ట్రస్మా మద్దతు ఉంటుందని DEO కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రెసిడెంట్ వల్లభనేని శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ హాలా రాజు,స్టేట్ ఈసీ మెంబెర్ ఎండీ నయీమ్, తాలుకా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేట హక్కులకై 'రక్షణ సేన' పోరుకేక!

- వెనక్కి పోయిన విద్యాసంస్థలను తెచ్చేవరకు వదిలేది లేదు!
- జిల్లా కేంద్రంలో 'టిఆర్ఎస్' మహా ధర్నా సక్సెస్.. కలెక్టరేట్ షేక్!
- జిల్లా నుంచి వెనక్కి వెళ్లిన ప్రభుత్వ విద్యాసంస్థలను వెనక్కి తీసుకురావాలి
- తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్
- జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ ధర్నా విజయవంతం
- కలెక్టరేట్లో పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేత

నారాయణపేట ప్రతినిధి మే 26 (ప్రజా జ్యోతి)
జిల్లా హక్కుల సాధనకై తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) శంఖారావం పూరించింది. జిల్లా నుంచి వెనక్కి తరలించిన ప్రభుత్వ విద్యాసంస్థలను వెంటనే తిరిగి తీసుకురావాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రం మంగళవారం ఉప్పెనలా మారింది. తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ నాయకత్వంలో మున్సిపల్ పార్కు వద్ద నిర్వహించిన భారీ ధర్నా నిర్వహించగా అత్యంత విజయవంతమైంది. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన జనసందోహంతో నారాయణపేట వీధులు హోరెత్తాయి. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పార్కు సమీపంలో తెలంగాణ రక్షణ సేన జెండాను ఆవిష్కరించారు. "కల్వకుంట్ల కవిత నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం జరిగిన ధర్నాలో గవినోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వ ఉదాసీనతపై ఘాటుగా విరుచుకుపడ్డారు. జిల్లా నుండి వెనక్కి పోయిన ప్రభుత్వ విద్యాసంస్థలను తక్షణమే నారాయణపేటకు రప్పించి తరగతులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే అందుబాటులోకి తేవాలని, నూతన ఎస్పీ కార్యాలయ నిర్మాణాన్ని యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అర్హులైన రైతులందరికీ 'రైతు భరోసా' నిధులను తక్షణమే జమ చేయాలని, జిల్లాలో నత్తనడకన సాగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వికారాబాద్‌లో ఉన్న పంచాయతీరాజ్ ఎస్సి నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని, అలాగే పాలమూరులో ఉన్న దేవాదాయ శాఖ కార్యాలయాన్ని తక్షణమే నారాయణపేట జిల్లా కేంద్రానికి తరలించాలని గట్టిగా డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వ విద్యాసంస్థలను, కార్యాలయాలను వెనక్కి తీసుకువచ్చే వరకు మా పోరాటం ఆగదని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం నాయకులు,








కార్యకర్తలు భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. జిల్లా కలెక్టరేట్ పరిపాలనా అధికారి ( ఏవో) కి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలపై తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ మహా ధర్నాలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ రావు, కృష్ణ కిషోర్, కొడంగల్ పార్టీ ఇంచార్జి నీలి జనార్దన్, నారాయణపేట పట్టణ అధ్యక్షులు చంద్రు ముదిరాజ్, దామరగిద్ద పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్, కొత్తపల్లి అధ్యక్షులు , ఆశన్‌పల్లి నారాయణరెడ్డి, రమేష్, కాందేన్‌పల్లి ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, సాకలోనిపల్లి వెంకటేష్, నరేష్, భీమాషప్ప, నర్సింహ, చాకలి బసప్ప, లోకుర్తి మాణిక్యప్ప, వెంకటప్ప, కంసాన్‌పల్లి గోవిందు, మొగలమాడక నర్సిములు, పల్లెబండ గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపును త్వరగా పూర్తి చేయాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోళ్లు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 26 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. మంగళవారం, జిల్లాలోని ఘనపూర్ స్టేషన్ లో ఉన్న మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రం, ఘనపూర్ స్టేషన్ మండలంలోని నమిలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం, జఫర్గడ్ మండలంలోని కూనూరు గ్రామంలో గల పీఏసీఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎన్ని టోకెన్లు జారీ చేశారు, ఇప్పటివరకు ఎన్ని లారీలు, ట్రాక్టర్లు ధాన్యం తరలించాయి? ఏ సమయంలో ఏ మిల్లుకు పంపించారు? ట్రక్ షీట్‌లో వివరాలు సక్రమంగా నమోదు చేశారా? అనే అంశాలపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎన్ని ఓపీఎంఎస్ ఎంట్రీలు పూర్తి చేశారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ జారీ నుంచి మిల్లులకు తరలింపు వరకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టోకెన్ పొందిన రైతుల సంఖ్య, ప్రతి టోకెన్‌కు అనుగుణంగా ఎన్ని లారీలు, ట్రాక్టర్లు పంపించారో స్పష్టమైన రికార్డులు నిర్వహించాలని సూచించారు. ప్రతి మిల్లుకు ఏ సమయానికి వాహనాలు బయలుదేరాయో, ఇప్పటివరకు మొత్తం ఎన్ని లారీలు వెళ్లాయో, ట్రక్ షీట్‌లో నమోదు చేసిన వివరాలు సరిపోలేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో ప్రస్తుతం ఎన్ని కళ్లాల్లో ధాన్యం నిల్వలో ఉందో, ఎన్ని వాహనాల ఎంట్రీలు నమోదయ్యాయో కూడా నిరంతరం నవీకరణ చేయాలని ఆదేశించారు. ధాన్యం తేమ శాతాన్ని టోకెన్ వారీగా నమోదు చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఐకేపీ నమిలిగొండ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కేంద్రంలో ట్రక్కులు ఎప్పుడెప్పుడు బయలుదేరాయో, ఇప్పటివరకు ఎన్ని వాహనాలు వెళ్లాయో, ట్రక్ షీట్‌లో నమోదైన వివరాలను పరిశీలించారు. ధాన్యం నిల్వలు, గన్ని సంచుల లభ్యత, కాంటా పూర్తయిన తర్వాత మిగిలి ఉన్న ధాన్యం బస్తాల వివరాలు, రిజిస్టర్ నిర్వహణ, తదితర అంశాలపై ఆరా తీశారు. కేంద్రంలో ప్రస్తుతం ఎంత మంది హమాలీలు పనిచేస్తున్నారో తెలుసుకుని అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేసి వెంటనే లోడింగ్, అన్లోడింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ధాన్యం రవాణా ఆలస్యం కాకుండా ట్రక్కులు, డీసీఎంల ద్వారా వేగంగా తరలించాలని, లక్ష్యంగా నిర్ణయించిన రవాణా ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ధాన్యంలో తేమ శాతం, టోకెన్ వారీగా ధాన్యం కొనుగోలు పరిస్థితి, కాంటా నిర్వహణ, ఓపీఎంఎస్ నమోదు, గన్ని సంచుల లభ్యత, రిజిస్టర్ నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. కాంటా వద్ద 41 కిలోల ప్రకారం తూకం వేయాలని సూచించారు. ధాన్యం నిల్వ కాకుండా కేంద్రాల నిర్వహణ సమర్థంగా ఉండాలని సూచించారు. పీఏసీఎస్ కూనూరు కేంద్రంలో డీసీఎంల ద్వారా ధాన్యం తరలింపు పరిస్థితిని పరిశీలించారు. ఈ క్రమంలో రెండు లారీలను తక్షణమే ఈ కేంద్రానికి పంపించాలని ఆర్టీఓకు సూచించారు. ఈ నేపథ్యంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతమైన చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

## ఈ రెడ్డి సీతారాం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి మే 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ రెడ్డి నరసింహారెడ్డి తండ్రి సీతారామరెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం సభ్యురాలు యశస్వినీ రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామస్థాయి నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ జక్కుల వెంకటరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరి గాని వేణు, గ్రామ యూత్ అధ్యక్షులు గిరి గాని వేల్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకుల వెంకన్న, పంతంగి యాకయ్య ,కొమ్మురాజు, గజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులు వితంతువులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోండి

- విహెచ్ పీఎస్ మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 26 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న అర్హులైన వికలాంగులు వితంతువులు వృద్ధులు ప్రభుత్వం నూతన పింఛన్లు మంజూరు చేస్తున్న క్రమంలో అందరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా విహెచ్ పీఎస్ మండల అధ్యక్షుడు విరగంటి సమ్మయ్య సూచించారు. గత 13 సంవత్సరాల నుండి పింఛన్ రాక వృద్ధులు వికలాంగులు వితంతువులు మనోవేదన కు గురయ్యారని ప్రభుత్వం ఇటీవల నూతన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోమని ప్రకటించడంతో కొంతమేర వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ప్రభుత్వం భరోసా కల్పించడంతో మనోధైర్యాన్ని పొందాలని విరగంటి సమ్మయ్య పేర్కొన్నారు.మండలంలో ప్రతి ఒక్కరు తప్పకుండా గడువులోపు వికలాంగులు వృద్ధులు వితంతువులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు సమ్మయ్య పిలుపునిచ్చారు.

## ఓట్లప్పుడు గుర్తొచ్చిన వీఆర్ఎన్ తండా"..నీళ్లడిగితే పట్టదా..!

- మూడు రోజులుగా నీటి సరఫరా బంద్..- సర్పంచ్ నిర్లక్ష్యం పై తండా ప్రజల తీవ్ర ఆగ్రహం





**సంగెం, మే 26 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తండాల చుట్టూ తిరిగే నాయకులకు,గెలిచిన తర్వాత తండా ప్రజల కష్టాలు పట్టవా అంటూ వీఆర్ఎన్ తండావాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని వీఆర్ఎన్ తండాలో గత మూడు రోజులుగా తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు చుక్క నీటి కోసం అల్లాడిపోతున్నారు.

ఎండలు మండిపోతున్న ఈ తరుణంలో కనీసం తాగడానికి కూడా నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఊరిలో నీటి సౌకర్యం లేకపోవడంతో వేరే మార్గం లేక,కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి పైపుల ద్వారా నీటిని ఇళ్లకు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సర్పంచ్ నిర్లక్ష్యంపై నిరసన :** తండాలో గత మూడు రోజులుగా ఇంతటి తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నా,స్థానిక వీఆర్ఎన్ తండా సర్పంచ్ కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదని,ప్రజల ఇబ్బందులను పూర్తిగా గాలికొదిలేశారని తండావాసులు మండిపడుతున్నారు.సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. రోడ్డెక్కేందుకు సిద్ధమైన తండావాసులు : ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వీఆర్ఎన్ తండాకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఖాళీ కుండలతో పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో చేస్తామని తండా మహిళలు,యువకులు హెచ్చరిస్తున్నారు.

## మహిళలు బాలల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..!

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- కలెక్టర్ సత్య శారదతో కలిసి నూతన అంగన్వాడి కేంద్రం ప్రారంభం







**సంగెం, మే 26 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు,బాలల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో 'మహిళా శక్తి వారోత్సవాల' సందర్భంగా నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..చిన్నారుల విద్యాభివృద్ధికి, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడి కేంద్రాలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రీ-ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేయబోతున్నామని, విద్యార్థుల డైట్ చార్జీలను కూడా పెంచామని ఆయన వెల్లడించారు. అలాగే, రాష్ట్రంలో అత్యాధునిక విద్యా ప్రమాణాలతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, ప్రాథమిక విద్య,ఆరోగ్య సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే,కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ సత్య శారద పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్, గ్రామ సర్పంచ్ కందిమల్ల శ్రీకాంత్, ఉపసర్పంచుల పోరం జిల్లా అధ్యక్షుడు దండా నరేష్, మాజీ మండల అధ్యక్షుడు మాదవరెడ్డి, మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి, వర్కింగ్ ప్రెసడెంట్లు మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు,ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఏజెంట్ బాధ్యతాయుతంగా పనిచేయాలి





- కూడ చైర్మన్, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 26, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ నగరంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్స్ ముఖాముఖి అవగాహన సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై మాట్లాడారు.. ఓటర్ల జాబితా సవరణ, బూత్ స్థాయి ఎన్నికల ప్రక్రియలపై ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అనుసరించి ప్రతి ఏజెంట్ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఏజెంట్ వెంటనే తమ గ్రామ పంచాయతీ లేదా పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ ఎవరో తెలుసుకొని, 2025 ఓటర్ల జాబితాలోని ప్రతి ఓటర్‌ను 2002 ఓటర్ల జాబితాతో లింక్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో లింక్ అయిన ఓటర్లకు వివరాలతో కూడిన ఎన్యూమరేషన్ ఫారం, లింక్ కాని వారికి ఖాళీ ఎన్యూమరేషన్ ఫారం అందజేయబడుతుందని వివరించారు. లింక్ కాని ఓటర్లు తగిన గుర్తింపు పత్రాలు జతచేసి ఫారం నింపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బూత్ ఓటర్ల డేటా లెక్కింపునకు ముందే 2025 ఓటర్ల లిస్టును సేకరించి ఓటర్ల పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఏజెంట్లకు సూచించారు. ఒకవేళ 2002లో ఓటర్ వేరే ప్రాంతంలో ఉంటే ఆ నియోజకవర్గం, గ్రామం, ఇంటి నంబర్, పాత ఓటర్ ఐడీ నంబర్ వివరాలను సేకరించి అందిస్తే సులభంగా మ్యాపింగ్ చేయవచ్చని తెలిపారు. 18 నుంచి 43 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్ల తల్లిదండ్రుల ఓటర్ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వలస వెళ్లిన ఓటర్ల పాత నియోజకవర్గ వివరాలను కూడా సేకరించాలని, కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల ఆధార్ కార్డ్, పాత ఓటర్ ఐడీ, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు ముందుగానే సిద్ధంగా ఉంచుకునేలా చూడాలని కోరారు. డేటా లెక్కింపు ఖాళీ ఫారాలు ఇచ్చే లోపే వీలైనంత ఎక్కువ మంది ఓటర్లను లింక్ చేయించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే లింక్ అయిన ఓటర్లు కేవలం సంతకం చేసి ఫోటో అంటిస్తే సరిపోతుందని ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి



- పీవీ వారసత్వాన్ని ప్రతిబింబించే ఫోటో మ్యూజియం ఏర్పాటు
- జూన్ 28 నాటికి పీవీ విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవానికి సిద్ధం
- పీవీ కుటుంబ సభ్యులతో కలిసి మ్యూజియం పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**భీమదేవరపల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** మండలం లోని వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ 28 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం మాజీ ప్రధానమంత్రి దివంగత పాములపర్తి వెంకట నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పీవీ స్ఫూర్తి వనంలోని ఫోటో గ్యాలరీ, సైన్స్ మ్యూజియం, సమావేశ మందిరాన్ని సందర్శించిన కలెక్టర్ అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని పర్యాటక శాఖ, కుడా అధికారులకు సూచించారు. తాగునీటి పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పీవీ నరసింహారావు స్వగృహంలో ఏర్పాటు చేసిన ఫోటో మ్యూజియాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులతో దిగిన అరుదైన ఫోటోలను కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఫోటోల ప్రత్యేకత, చారిత్రక ప్రాముఖ్యతను పీవీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, పీవీ మదన్ మోహన్ కలెక్టర్‌కు వివరించారు. వివిధ దేశాల నుంచి పీవీ నరసింహారావుకు లభించిన పురస్కారాలు, ఆయన రచించిన పుస్తకాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పీవీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, తహసీల్దార్ రాజేష్, పర్యాటక శాఖ డీఈ ధనరాజ్, ఏఈ కీర్తి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం తరలించేందుకు అవస్థలు పడుతున్న రైతులు

- కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం విఫలం
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు



**ఏటూరునాగారం మే 26 (ప్రజాజ్యోతి):** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని లారీలు లేక బస్తాలు తరలించలేక రైతులు నానా తండాల పడుతున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహ రావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ధాన్యం పండించిన రైతులకు బారదాన బస్తాలను ఇవ్వకుండా పడిగాపుల పడేవిధంగా అరిగోస పుచ్చు కుంటున్నారని,లారీలు లేక బస్తాలను కొనుగోలు కేంద్రం వద్దనే కాపలా కాస్తూ కాపాడుకోవాల్సి వస్తుందని,లారీలకు రూ.4 నుండి 5 వేలు ఎక్కువ ఇస్తేనే వస్తామని లారీ యజమానులు చెప్పడం దానికి ప్రభుత్వం వత్తాసు పలకడం బాధాకరమని అన్నారు.అనేక కష్టాలను ఓర్చి దాన్యం విక్రయించు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు లేక రైతులు ఎండలో ఎండకు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని,మంత్రులు సైతం రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 26 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళేశ్వరంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహం చట్టవిరుద్ధమని, ఇది పిల్లల హక్కులను ఉల్లంఘించే సామాజిక దురాచారమని తెలిపారు. పిల్లలకు విద్య, ఆరోగ్యం మరియు సురక్షితమైన భవిష్యత్తు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చట్ట ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం జరగాలని తెలిపారు. భారతదేశంలో అమల్లో ఉన్న "బాల్య వివాహాల నిషేధ చట్టం--2006" ప్రకారం బాల్య వివాహాలు నిర్వహించిన వారిపై రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.1,00,000 వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయని హెచ్చరించారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098 చైల్డ్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి,భరోసా ఎస్ఐ స్వప్న కుమారి,సీడీపీఓ,అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు మరియు పురుషులు పాల్గొన్నారు.



## పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి

- ఎంఈఓ సునీత రాణి

**భీమదేవరపల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన - - ప్రగతి పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారి ఎం.సునీత రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థుల చేరికలు పెంచడంపై చర్చించారు. జూన్ 3న జరిగే గ్రామ సభల్లో తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కొత్తపల్లి ఉపాధ్యాయుడు కటకం రాజు తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నందుకు అధికారులు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. యువ సర్పంచ్‌లు గ్రామాల్లో చర్చించి ప్రైవేట్ స్కూల్ వాహనాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎంపీవో నాగరాజు, ఏపీఎం వేణు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.వసంతరావు, డి.రమేష్, ఇంచార్జి ప్రదీప్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



## విధినిర్వహణలో ఫిట్ నెస్ తప్పనిసరి

ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు ప్రతాప్ నాయుడు, శ్రీనివాసరావు

ఘనంగా ఎస్పీఎఫ్ 10 కే రన్

పాల్గొన్న జెన్కో,డ్యామ్ ఎస్పీఎఫ్ సిబ్బంది

నాగార్జునసాగర్,మే 26 ప్రజా జ్యోతి:
విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఫిట్నెస్ అత్యంత కీలకం,ఫిట్నెస్ సరిగ్గా





ఉన్నప్పుడే విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు ప్రతాప్ నాయుడు,శ్రీనివాసరావు లు,తెలిపారు, మంగళవారం,ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి మాధవ రావుల ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్‌లో 10 కే రన్ నిర్వహించారు.పైలాన్ పిల్లర్ నుండి ప్రారంభమైన ఈ రన్ హిల్ కాలనీ డౌన్ పార్క్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ సిబ్బంది నిత్యం తమ ఫిట్నెస్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పరుగుతో పాటు సిబ్బంది శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి పలు రకాల వ్యాయామాలు ఫిజికల్ ఎక్సర్సైజులు చేయించారు,ఫిట్నెస్‌తో ఉండే సిబ్బంది మాత్రమే విధుల్లో చురుగ్గా పాల్గొని అనుకున్న లక్ష్యాలను సాధించగలరని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుబాబు,ఏ ఎస్ఐలు,పుల్లయ్య, మహమూద్, సాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ సిబ్బంది,జెన్కో ఎస్పీఎఫ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని ఒడిసి పడదాం.. భూగర్భ జలాలు పెంపొందిద్దాం

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి

నాంపల్లి,మే,26(ప్రజా జ్యోతి):
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలలో జలసంచాయ్ – జన్ భగీదారి కార్యక్రమం మీద మంగళవారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామపంచాయతీలో



ప్రజా ప్రతినిధులకు, మహిళ సంఘ సభ్యులకు ,ఉపాధి హామీ కూలీలకు నీటి వినియోగం నీటి విలువ మీద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

భూమి కలిగిన ప్రతి రైతు భూమి చుట్టూ వరద కట్టలు ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టుకోవాలి. ప్రతి రైతు నీటి నిల్వ కొరకు పత్తికుంట నిర్మాణం చేపట్టుకోవాలని సూచించినారు. ప్రతి ఇంటికి 6,200 తోటి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ చేసిన వారందరికీ పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించడం జరుగుతుంది.పని ప్రదేశంలో సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుంది. పనిచేసిన ప్రతి ఒక్కరికి మే 5వ తారీఖు వరకు వేతనం చెల్లింపులు చేయడం జరిగింది. మహిళా సంఘ సభ్యులు వ్యక్తిగత మరుగుదొడ్డి లేని వారు పంచాయతీ కార్యదర్శి కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘ సభ్యులకు గ్రామస్థాయిలో ప్రభుత్వం 10 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ సంఘం కార్యాలయం మంజూరు చేసింది. ఇట్టి పనిని త్వరగా పూర్తి చేయాలని సూచించడం జరిగింది .వన మహోత్సవం లో భాగంగా ఆసక్తి గల రైతులు పండ్లతోటల పెంపకం కొరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించడం జరిగింది. మార్కెట్ సౌకర్యం ఎక్కువ ఉన్నందున మునగ తోట పెంచుకునే రైతులను ప్రోత్సహించి, మునుగతోట పెంపకం పనులు అధిక మొత్తంలో చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిఓ సిహెచ్ మధు, ఏపీవో గుంటుక వెంకటేశం, సర్పంచ్ లు బిసు అరుణ శ్రీశైలం, గానుగు వెళ్లి సర్పంచ్ ఆకులపల్లి పర్వతలు, జాన్ తండా సర్పంచ్ సబావత్ వెంకన్న, పెద్దాపురం సర్పంచ్ పల్లె వేంకటేష్ గౌడ్, ఈసీ లింగయ్య, పోలీస్ సిబ్బంది సైదులు, శ్రీకాంత్, రమేష్, వెలుగు సీసీలు శ్రీరాములు, వెంకన్న, ఉపాధి హామీ కూలీలు, మహిళ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో జూన్ 3న టీయూడబ్ల్యూ జే జిల్లా మహాసభ

సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

27వ తేదీ సాయంత్రంతో ముగియనున్న సభ్యత్వాల నమోదు

టీయూడబ్లూ జే (ఐజేయూ) నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి వెల్లడి

నాగార్జునసాగర్, మే 26 ప్రజా జ్యోతి:
జూన్ 3వ తేదీన నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉమ్మడి జర్నలిస్టుల సంఘం (టీయూడ బ్ల్యూజే – ఐజేయూ) నల్లగొండ జిల్లా మహాసభను అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి నిర్వహిస్తున్నట్లు,జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు,ఆయన తెలిపిన వివరాల ప్రకారం,మంగళవారం ఉదయం నల్లగొండలో నిర్వహించిన ఒక ముఖ్య సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు,ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ వేముల వీరేశం,తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌కు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికల ప్రతినిధులు,ఫోటో జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందని కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.తీవ్రమైన ఎండలు ఉన్నప్పటికీ,యూనియన్ సభ్యులంతా క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొని సభ్యత్వ నమోదును విజయవంతం చేస్తున్నందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ నెల 27వ తేదీ (బుధవారం) సాయంత్రంతో సభ్యత్వ నమోదు గడువు ముగుస్తుంది,జిల్లాలో ఇంకా ఎవరైనా సభ్యత్వం తీసుకోని జర్నలిస్టులు ఉంటే,వెంటనే స్థానిక మండల, నియోజకవర్గ,జిల్లా నాయకులు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.జిల్లాలోని ప్రతి జర్నలిస్టు హక్కుల రక్షణ కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని గార్లపాటి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇళ్ల స్థలాలు,ఇంటి నిర్మాణం,హెల్త్ కార్డులు,అలాగే అక్రిడిటేషన్ కార్డుల సాధన కోసం యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని,ఇందుకోసం నిరంతరం పోరాడుతుందని ఆయన భరోసా ఇచ్చారు.అని తెలిపారు.

## కార్పొరేట్ స్థాయిలో మర్రిగూడ కస్తూరిబా పాఠశాల

సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో కార్పొరేట్ హంగులు

మర్రిగూడ కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం

రూ. 1.5 కోట్లతో సకల వసతులు, ప్రహరీ గోడ, ఆధునిక డార్మెంటరీల నిర్మాణం

టాప్ సాధించిన విద్యార్థినులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రైజ్ మనీ

2026–27 విద్యాసంవత్సరానికి సీట్ల వివరాలు విడుదల చేసిన ఎస్ఓ జ్యోతి

మర్రిగూడ, మే 26(ప్రజాజ్యోతి ):
పేద, మధ్యతరగతి విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా మర్రిగూడ



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సరికొత్త హంగులతో అలరారుతోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో రూ. 1.5 కోట్ల భారీ వ్యయంతో ఈ విద్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యార్థినుల భద్రత కోసం ప్రహరీ గోడ, విశాలమైన తరగతి గదులు, ఆధునిక డార్మెంటరీలు, బాత్రూమ్స్‌తో పాటు శారీరక దారుఢ్యానికి ప్రాధాన్యతనిస్తూ విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని ఇక్కడ ఏర్పాటు చేసి ఇటీవలే ఘనంగా ప్రారంభించారు.

**ప్రతిభావంతులకు 'కోమటిరెడ్డి' ప్రైజ్ మని:**

పాఠశాల ప్రత్యేక అధికారి జ్యోతి చొరవతో ఈ విద్యాలయం ఉత్తమ ఫలితాలను సాధిస్తూ దూసుకుపోతోంది. ఇటీవలే విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇక్కడి విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటారు. కాగా, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుకుంటూ క్లాస్ ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థినులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున ప్రత్యేకంగా ప్రైజ్ మనీఅందించి ప్రోత్సహిస్తున్నారు.

**అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు:**

2026–27 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రత్యేక అధికారి జ్యోతి తెలిపారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు.
6వ తరగతి: 40 సీట్లు,7వ తరగతి: 20 సీట్లు,8వ తరగతి: 05 సీట్లు

**ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం:**

ఎంపీసీ : 40 సీట్లు,బైపీసీ : 40 సీట్లు,అనుభవజ్ఞులైన, సుశిక్షితులైన అధ్యాపకులచే బోధన.రుచికరమైన, నాణ్యమైన భోజన వసతి.పూర్తి ఉచిత హాస్టల్ సౌకర్యం.అర్హులైన విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు, అడ్మిషన్ల కొరకు వెంటనే పాఠశాల సిబ్బందిని సంప్రదించాలని ఎస్ఓ జ్యోతి కోరారు.

## ఎన్ఎస్పి క్వార్టర్ల నోటీసులపై బిఆర్ఎస్ నిరసన

నోటీసులు వెనక్కి తీసుకోవాలని అధికారులకు వినతి

నాగార్జునసాగర్ మే 26 ప్రజా జ్యోతి:
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్పి క్వార్టర్స్ నివాస గృహాలను ఖాళీ చేయాలంటూ అధికారులు నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



మంగళవారం,సాగర్ ఇంజనీర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు, అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం కు వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్,తెలంగాణ ఉద్యమకారుడు రమేష్ జి మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇక్కడే నివసిస్తున్న ప్రజలను అర్ధాంతరంగా ఇల్లు ఖాళీ చేయమనడం అత్యంత దారుణమని మండిపడ్డారు,మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ సభా వేదికపై సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మాట్లాడుతూ 58,59 జీవోల ప్రకారం క్వార్టర్స్ నివాసితులకు ఇళ్లు క్రమబద్ధీకరించి అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ హామీని పూర్తిగా తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. ఇప్పటికే 58,59 జీవోల ప్రకారం రిజిస్ట్రేషన్ పూర్తయిన ఇళ్లకు కూడా మళ్లీ నోటీసులు ఇవ్వడం అధికారుల



నిర్లక్ష్యానికి, హాస్యాస్పద వైఖరికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యులు, అధికారులు స్పందించి నివాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నాయకత్వంలో ప్రజల తరఫున పోరాడటానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన హెచ్చరించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నకరికంటి సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. నివాసితుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్ముందు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో 10వ వార్డు ఇంచార్జ్ కోడా విజయ్,2వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ గని,4వ వార్డ్ ఇంచార్జ్ విజయ్,6వ వార్డ్ ఇంచార్జ్ చంద్రమౌళి నాయక్,ఆదాసు విక్రమ్,కోదండ,నరేష్, నజీర్,షరీఫ్,ఎస్కే రఫీ భాష,శేఖరాచారి,లక్ష్మణ్ నాయక్,దారా రవి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో ఘనంగా ముగిసిన 'పీఎం శ్రీ' సమ్మర్ క్యాంప్

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసిన వేసవి శిబిరం

సర్టిఫికెట్లు అందుకుని మురిసిపోయిన విద్యార్థులు

ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ శారద, ప్రిన్సిపాల్ వెంకటేశం

మర్రిగూడ, మే 26(ప్రజాజ్యోతి ):
మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా ఉత్సాహంగా సాగిన 'పీఎం శ్రీ' మోడల్ స్కూల్ సమ్మర్ క్యాంప్ సోమవారంతో అత్యంత ఘనంగా ముగిసింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారిలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో ఈ వేసవి శిబిరాన్ని నిర్వహించారు. సెలవు రోజుల్లో విద్యార్థులకు వినోదంతో కూడిన విజ్ఞానాన్ని అందించిన ఈ క్యాంప్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన విభిన్న అంశాలపై శిక్షణ ఇచ్చారు. యోగా, డ్యాన్స్, మ్యూజిక్, చిత్రలేఖనం, ఆటల వంటి సృజనాత్మక రంగాలతో



పాటు,నేటి సమాజానికి ఎంతో అవసరమైన స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ బేసిక్స్ అంశాలపై నిపుణులతో ప్రత్యేక క్లాసులు నిర్వహించారు. వీటితో పాటు పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులంతా ప్రతిరోజూ ఎంతో ఉత్సాహంగా హాజరవుతూ, తమలోని ప్రతిభను చాటుకున్నారు. ఈ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శారద మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని చదువుకే పరిమితం కాకుండా, సమాజంలో రాణించడానికి అవసరమైన జీవన నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. ఇలాంటి సమ్మర్ క్యాంప్‌ల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పీఎం శ్రీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం మాట్లాడుతూ సెలవు సమయాన్ని వృథా చేసుకోకుండా, కొత్త విషయాలు నేర్చుకోవడానికి కేటాయించిన విద్యార్థులను అభినందించారు. ఇక్కడ నేర్చుకున్న విషయాలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్యాంప్ ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా 'సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్లను' అందజేశారు. సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. అనంతరం విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా విందు భోజనాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ హై స్కూల్ హెడ్ మాస్టర్ రూప్ సింగ్, ఉపాధ్యాయులు స్వప్న, కర్నాటి శ్రీహరి, శంకర్, సత్యనారాయణ, యాదయ్య, కొండల్,సీఆర్పీలు బిచ్చయ్య నాయక్, చంద్రయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై ఈ ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై బీఎస్పీ, సీపీఎం ధర్నా

భూదాన్ పోచంపల్లి, మే 26 (ప్రజాజ్యోతి)
మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ, సీపీఎం ఆధ్వర్యంలో



నేతాజీ విగ్రహం వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షుడు మీసాల సైదులు మాట్లాడుతూ మిల్లర్లు రైతుల నుంచి రెండు కిలోలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే వేగవంతంగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల సుమన్, గూని శ్రీకాంత్, సిపిఎం నాయకులు మంచాల మధు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి: సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 26(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు




ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం చివ్వెంల మండలం బీబీగూడెంలోని శివ దుర్గ రైస్ మిల్,తిరుమలగిరి మండలంలోని ఇటూరు గ్రామంలో సోమేశ్వర రైస్ మిల్ ఇండస్ట్రీ,వ్యవసాయ మార్కెట్,పారా రైస్ మిల్,తాటిపాముల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్ లోడింగ్ చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని



ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు,సివిల్ సప్లైస్ డీఎం శ్రీధర్ రెడ్డి,చివ్వెంల తహసిల్దార్ చంద్రశేఖర్, తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్,రైస్ మిల్లర్లు యజమానులు తదితరులున్నారు.

# నందిపేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

(నందిపేట్, ప్రజాజ్యోతి )
నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్–2026 ఇంజనీరింగ్ డిప్లొమా ప్రవేశాలకు సంబంధించిన తొలి దశ ధ్రువపత్రాల పరిశీలన మే 29 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్. రాజ్‌కుమార్ తెలిపారు. అభ్యర్థులు మే 27 నుంచి 31 వరకు https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ ప్రకారం రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. కళాశాలలో మెకానికల్, ఈసీఈ, సీఎస్ఈ డిప్లొమా కోర్సుల్లో




ఒక్కో విభాగంలో 60 సీట్లు ఉన్నాయని చెప్పరు . పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధితో పాటు ఉన్నత విద్య అవకాశాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు.

# బషీరాబాద్‌లో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం

కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి )మే 26:
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు “మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత” కార్యక్రమంలో భాగంగా మంగళవారం కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీ జి. మధుకర్ గ్రామస్థులకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీటీవీ వ్యవస్థలు 24 గంటల పర్యవేక్షణ ద్వారా అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడంలో, నేరాల నియంత్రణలో పోలీసులకు ఎంతగానో సహకరిస్తాయని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద, వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు



చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా “కమ్యూనిటీ పోలీసింగ్” వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని హెడ్ కానిస్టేబుల్ మధుకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులు కబ్జాకు గురి చేస్తే చర్యలు తప్పవు

నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నల్ల మట్టి తవ్వకాల పేరిట చెరువు శిఖం భూముల కబ్జాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నల్ల మట్టి తరలింపు పేరుతో కొంతమంది దానిని దుర్వినియోగం చేస్తూ.. నల్లమట్టి తవ్వకాలు జరిపి చెరువు శిఖం భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి వారి సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ తదితర శాఖల అధికారుల నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేయబడతాయన్నారు. ఎవరు కూడా చట్టాన్ని ఉల్లంఘించి పనులు చేయవద్దని అలా చేస్తే చట్టపరమైన చిక్కులు ఎదుర్కోక తప్పదని సూచించారు. ఈ మేరకు సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్, మైనింగ్, పోలీసు, శాఖల అధికారులకు నిరంతర పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. సహజవనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటిశీచారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే
# కఠిన చర్యలు మండల వ్యవసాయ అధికారి

సిరికొండ( ప్రజా జ్యోతి )మే 26
సిరికొండ మండలంలోని విత్తన డీలర్స్ తో ఈ వానకాలం లో ప్రభుత్వం గుర్తించిన వరి రకాల పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అని మండల వ్యవసాయ అధికారి టి నర్సయ్య తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన ఎనిమిది రకాలను విత్తన డీలర్లు గుర్తింపు పొందిన విత్తన కంపెనీల నుండి విత్తనాలను తీసుకొని రైతులకు అమ్మాలి. రైతు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి. రైతులు డీలర్ వద్ద విత్తనాలు కొనే ముందు విత్తన బ్యాగు పైన ఉన్న విత్తన వివరాలను పూర్తిగా తెలుసుకోవాలి. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మినచో కఠిన చర్యలు



తీసుకోబడును. ప్రభుత్వం గుర్తించిన ఎనిమిది రకాల వరి విత్తనాలు అధిక దిగుబడి చీడపీడలు తక్కువ మరియు నూకాశాతం తక్కువగా ఉండును కావున రైతులు ఎనిమిది రకాల వైపు మొగ్గు చూపాలని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్సయ్య, మండల డీలర్లు పాల్గొనడం జరిగింది.

# లోలం గ్రామ భూ వివాదం పై అధికారుల జోక్యం

ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 26
ఇందల్వాయి మండల కేంద్రంలోని లోలం గ్రామంలో సర్వే నంబర్లు 208.209.230. సంబంధించిన భూమి వివాదం ఇరువర్గాల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఇటీవల చోటు చేసుకున్న ఘర్షణపై రెవెన్యూ అధికారులు స్పందించారు. ఆర్డీవో రాజేంద్రకుమార్ ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గల ప్రజలతో మాట్లాడారు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచిస్తూ ఎవరు గొడవలకు దిగవద్దని హెచ్చరించారు ఇరువర్గాల అభిప్రాయాలు తెలుసుకొని అనంతరం మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం. అని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈరోజు మంగళవారం ఉదయం 10 గంటల కు



ఆర్డిఓ రాజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో బాలయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సందీప్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను పిలిచి భూమి విషయంలో తుది నిర్ణయం వచ్చేవరకు ఎవరు ఆ స్థలం. శాంతి భద్రతల ఇరువర్గాల గ్రామ ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు



ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 26
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ ఆదేశానుసారం డిచ్పల్లి మండలంలోని నడిపల్లి గ్రామంలో ఆర్ఎంపీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మీరు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఎలాంటి ఇంజక్షన్లు గానీ యాంటీబయాటిక్స్ గాని స్థిరైడ్స్ గాని ఐవీ ఫ్లూయిడ్స్ గాని వాడ రాదని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సికిందర్ నాయక్ హెచ్చరించారు. గాయాలకు కట్టుకట్టడం ప్రథమ చికిత్స అందిస్తూ తగిన సలహాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఇంజక్షన్లు వాడి ఇష్టం వచ్చినట్లుగా మురికి కాలువలో పాడేయడం వల్ల గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు గాయాలు అవుతున్నాయి. కావున జాగ్రత్తగా బయో మెడికల్ వెయిస్ట్ మేనేజ్మెంట్ చేయాలని సూచించారు. ఇది మొదటి హెచ్చరికగా భావించాలని ఇది తిరిగి పునరావృతము అయినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సికిందర్ నాయక్ హెచ్చరించారు. వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానం గురించి స్థానిక వైద్యాధికారి డాక్టర్ సుశాంత్ రెడ్డి వివరించారు. ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా అవసరమైతే తప్ప బయట తిరగరాదని కచ్చితంగా తిరగాల్సి వస్తే గొడుగు గాని తలపై టోపీ గాని ధరించి తిరగాలని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ వేసవి కాలంలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు సిర్ప గోవర్ధన్,వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు రాజేందర్ ఆరోగ్య కార్యకర్త బాధావత్ సుజాత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

- ఐదుగురు అరెస్ట్.. రూ.48,100 నగదు స్వాధీనం - నాలుగు బైక్‌లు, మొబైల్ ఫోన్లు సీజ్

గాంధారి, మే 26 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పోతంగల్ అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు మెరుపుదాడి నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.48,100 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. పోతంగల్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు గాంధారి పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ మహేందర్ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి నగదు, మొబైల్



ఫోన్లు, బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మాట్లాడుతూ జూదం కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీసే ప్రమాదకరమైన వ్యసనమని హెచ్చరించారు. యువత ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఫామ్‌హౌస్‌లు, తోటలు, నిర్మానుష్య ప్రాంతాల్లో నిర్వహించే పేకాట శిబిరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎక్కడైనా జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా ‘డయల్--100’కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం

- విద్యార్థులను అభినందించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త
- ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త
- జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దెల శ్రీనివాస్

కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)
ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో లక్ష్మీదేవి గార్డెన్స్ లో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో 550 కి పైగా మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థుల కోసం నిర్వహించిన ఉత్తమ వైశ్య విద్యార్థుల అభినందన సభ కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మీయ అతిథి ఉప్పల శ్రీనివాస్ గుప్త,తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి డాక్టర్ దుద్దెల శ్రీనివాస్ గుప్త లు మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను





నిర్దేశించుకోవాలని ఆ లక్ష్యాలను సాధించుకోవడం కోసం నిరంతరం కృషి చేయాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు,ప్రస్తుత పోటీ పరిస్థితుల్లో ప్రతి మార్కు కూడా విలువైన దానిని అన్నారు.బట్టి పద్ధతిలో కాకుండా ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుంటేనే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని అన్నారు. మార్కులతో పాటుగా ఆధ్యాత్మిక భావన,సామాజిక సేవలో భాగస్వాములు అయినప్పుడే అని జీవితం సంతోషదాయకంగా ఉంటుందనే విషయాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజెప్పాలని అన్నారు. ఐవిఎఫ్ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 56 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,యువజన విభాగం రాష్ట్ర నాయకులు నరేశ్,నవీన్,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్,మహిళా విభాగం అధ్యక్షురాలు బుక్క రజని,ప్రధాన కార్యదర్శి చిలువేరి మారుతి, కోశాధికారి గజవాడ రవి అన్నపూర్ణ,ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్, ఎర్రం విజయ్ కుమార్,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ సలహాదారులు శనిసెట్టి శ్రీనివాస్,మందుల రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.




# చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులపై ఆకస్మిక తనిఖీ

- పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : అధికారులు
- ఏపీఓ అన్నపూర్ణ - ఎంపీడీవో హెప్సీబా రాణి
- ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన డీఈ సుభాష్, ఏఈ రాము
- సర్పంచ్ భీమయల లక్ష్మీరాజు ఆధ్వర్యంలో పర్యటన



కామారెడ్డి రూరల్, మే 26 (ప్రజా జ్యోతి):
కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను ఏపీఓ అన్నపూర్ణ, ఎంపీడీవో హెప్సీబా రాణి స్వయంగా పరిశీలించి పనుల పురోగతి, కూలీల హాజరు, మస్టర్ రోల్స్ నిర్వహణ, పనుల నాణ్యత, ప్రభుత్వ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు గ్రామీణ కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. పనులు నాణ్యతతో పాటు పారదర్శకంగా నిర్వహించాలని, కూలీల హాజరు నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత సిబ్బందికి సూచించారు.కూలీలకు అందుతున్న వేతనాలపై ఆరా తీసిన అధికారులు, వేతనాలు సమయానికి వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న




మట్టి పనులు, చెరువు పరిసరాల అభివృద్ధి, కాలువల శుభ్రత, ఇతర గ్రామాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన అధికారులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ఉండాలని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల రూపురేఖలు మారాలని ఆకాంక్షించారు.అధికారులు ఉపాధి కూలీలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను డీఈ సుభాష్, ఏఈ రాము పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలను సకాలంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయల లక్ష్మీరాజు, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, గ్రామ సెక్రటరీ రాజేందర్, నాలుగో వార్డు సభ్యుడు గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో అధికారులు స్వయంగా పర్యటించి పనులను పరిశీలించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# రైలు కిందపడి 19 గొర్రెల మృతి

- బాధిత రైతుకు లక్షన్నర ఆస్తి నష్టం - ప్రభుత్వ సహాయం కోరిన గ్రామస్తులు

కామారెడ్డి ప్రతినిధి మే 26. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ 1వ వార్డులో విషాద ఘటన చోటుచేసుకుంది. రైలు కిందపడి 19 గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కుర్మ ఆరెల్లి లక్ష్మి తన గొర్రెల మందను మంగళవారం ఉదయం మేతకు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గ్రామంలోని కల్లు దుకాణం సమీపానికి వెళ్లగానే రైలు పెద్ద శబ్దంతో హారన్ కొట్టింది. దీంతో భయాందోళనకు గురైన గొర్రెలు ఒక్కసారిగా పరిగెత్తి హడావుడిగా వెళ్లి రైలు పట్టాలపైకి చేరాయి. ఈ క్రమంలో 19 గొర్రెలు రైలు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ ఘటనలో బాధిత రైతుకు సుమారు లక్షన్నర రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి బాధిత రైతుకు తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## రెండవ రోజుకు చేరుకున్న ఐకెపి వివోఏల నిరవధిక సమ్మె



సిరికొండ ( ప్రజా జ్యోతి) మే 26
సిరికొండ మండల కేంద్రంలో ఐకెపి వివోఏలు తమ సమస్యల పరిష్కారం కోసం రెండో రోజు సమ్మె కొనసాగించారు. ఐకెపి వివోఏల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సున్నపు స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లు కనీస వేతనం 26000 చెల్లించాలని, ఆరోగ్య బీమా, హెచ్ ఆర్ పాలసీ, అర్హులైన వారికి సీసీ లుగా నియమించాలని జీవో 58 సవరించాలని, ప్రతి గ్రామ సంఘానికి ట్యాబు నెట్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐకెపి విఓఏల యూనియన్ మండల అధ్యక్షులు మూన్ సింగ్, స్వామి, జ్యోతి,రామచందర్, వరలక్ష్మి, వినోద్, సునీత, మండల విఓఏ లు తదితరులు పాల్గొన్నారు

# వరి కొయ్యలు కాల్చొద్దు.. కుళ్ళింపజేయాలి!



**నర్సాపూర్ మే 26 (ప్రజాజ్యోతి)**
వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల భూసారంతో పాటు పర్యావరణం దెబ్బతింటుందని, వాటిని పొలాల్లోనే కుళ్ళింపజేసి ఎరువుగా మార్చుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో వరి కొయ్యలు తగలబెడుతున్న పొలాలను ఏఓ దీపిక, ఏఈఓ మోహన్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 15 కిలోల యూరియాను చల్లి, నీటి తడి ఇచ్చి రోటవేటర్‌తో దున్నితే 20-30 రోజుల్లో కొయ్యలు పూర్తిగా కుళ్ళిపోతాయన్నారు. దీనివల్ల భూమికి భాస్వరం, సల్ఫర్ వంటి పోషకాలు అంది, రసాయన ఎరువుల ఖర్చు తగ్గి తదుపరి పంటకు అధిక దిగుబడి వస్తుందని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు, రైతులు ఉన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం



**నర్సాపూర్ మే 26 (ప్రజాజ్యోతి)**
మహిళల ఆర్థిక అభ్యున్నతి, స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి స్పష్టం చేశారు. పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహిళా వారోత్సవాల ప్రత్యేక సమావేశాన్ని పురపాలక కమిషనర్ సాయికుమార్‌తో కలిసి ఆమె సమీక్షించారు. ఇందిరా మహిళా శక్తి, స్త్రీ నిధి, పీఎం స్వనిధి పథకాల ద్వారా రుణాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, వీధి వ్యాపారుల గుర్తింపుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం, పొదుపు సంఘాల పరిధిలోకి రాని అర్హులైన మహిళలను గుర్తించి నూతన గ్రూపులను ఏర్పాటు చేసేందుకు వార్డుల వారీగా సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్లు అఫ్రీన్, అంతారం సుధీర్ గౌడ్, సీఓ దేవపాల, ఆర్పీలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు నిలిపివేయాలి

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 26 :**
పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపడుతున్న మంత్రి, ఎమ్మెల్యేలకు ముందు రైతుల వద్ద కొనుగోలు చేయాలని సూచించినం దుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు తీసుకోవ డం అన్యాయమని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు. కార్మికులకు ప్రజల పక్షాన మాట్లాడే హక్కు ఉందనే విషయాన్ని గుర్తించకుండా అధికారులు మూర్ఖంగా వ్యవహరించ డం బాధాకరమని పేర్కొన్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై జగిత్యాలలో నిరసన చేపడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు "ముందు వడ్లు కొనండి" అని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్ డ్రైవర్ అశోక్‌కు డ్యూటీకి రావద్దంటూ రిమూవల్ లెటర్ ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. డ్రైవర్ అశోక్ తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల సమస్యల గురించి మాత్రమే మాట్లాడానని స్పష్టం చేసినప్పటికీ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రిమూ వల్ లెటర్ జారీ చేయడం కార్మిక హక్కుల ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి ఉద్యోగి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల తరఫున మాట్లాడిన డ్రైవర్ అశోక్‌ను అభినందిస్తున్నా మని తెలిపారు. వెంటనే డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యలను ఉపసంహరించు కోవాలని ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి



**అల్లాదుర్గం మే 26 (ప్రజాజ్యోతి)**
మండల పరిధిలో గల చిల్వర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి కలిసి మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర క్వింటాల్కు 3699 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శులు అంజా గౌడ్, బాలకిషన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం,సర్పంచ్లు వీరన్న శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా, కొంక శ్రీశైలం, మహేష్ , జైపాల్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ నాయక్ , ప్రభు , రఘువీర్, సంగమేశ్,ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెక్రటరీ శివ గౌడ్, సంపత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు లేని గ్రామాలే లక్ష్యం

- ఐసీడీఎస్ సూపర్వైజర్ శివకుమారి



**నర్సాపూర్ మే 26 (ప్రజాజ్యోతి)**
బాల్య వివాహాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ శివకుమారి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో సర్పంచ్ పోచయ్య ఆధ్వర్యంలో మంగళవారం విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు అవగాహన సదస్సు నిర్వహించారు. 'బాల్య వివాహం.. బతుకులు ఆగం' అనే అంశంపై అవగాహన కల్పించారు. సీతారాంపూర్‌ను బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని, చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తే అమ్మాయిల జీవితాలు నాశనమవుతాయని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఊహ, భరోసా టీం ప్రతినిధులు భార్గవి, సంగీత, అంగన్‌వాడీ టీచర్ అశ్విని, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి



**తొగుట, మే 26 (ప్రజాజ్యోతి):**
పచ్చిరొట్టే విత్తనాలు అయిన జీలుగ, జనుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి సూచించారు. తొగుట మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో రైతులకు జీలుగ, జనుము సబ్సిడి విత్తనాలను తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీలుగ విక్రయ ధర ఒక కేజీ కిట్ 163.50 ఉండగా సబ్సిడి పై 81.75 రైతు చెల్లించాల్సి ఉంటుందని, 30 కేజీ బ్యాగ్ ధర 2452, జనుము విక్రయ ధర ప్రతి కేజీ కి 155 కాగా సబ్సిడీ మొత్తం 77.75 రైతు చెల్లించాల్సిన అవసరం ఉంటుందని, 40 కేజీ బ్యాగ్ ధర 3110 రూపాయలకు పచ్చి రొట్ట ఎరువులు అందిస్తునామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు, స్థానిక సర్పంచ్ శోభ కొండల్ రెడ్డి, వ్యవసాయ అధికారి మోహన్, డైరెక్టర్ అన్సర్, గ్రామ పార్టీ అధ్యక్షులు భరత్ తేజ, నాయకులు, రైతులు లక్ష్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎల్ల రెడ్డి, నాగరాజు, వంశీ రెడ్డి, పోచయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చింతల భాగయ్య

- ఉపాధ్యక్షులు కన్నే బోయిన నర్సింలు
- అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం






**కొల్చారం( ప్రజాజ్యోతి ) మే 26 :**
మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యులు, పెద్దలు, యువత, ప్రముఖుల సమక్షంలో జరిగిన సమావేశంలో సంఘ భవిష్యత్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక ఐక్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా సంఘం అధ్యక్షులుగా చింతల భాగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్, కోశాధికారిగా కన్నెబోయిన వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చింతల చంద్రశేఖర్ ముదిరాజ్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సంఘ సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు చింతల భాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరి సహకారంతో ముదిరాజ్ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, విద్యా మరియు సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు తీసుకెళ్తామన్నారు. సంఘ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు , సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. సంఘ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తూ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతవుతున్న పుడమి తల్లి

- నేలతల్లికి తీరని నష్టం
- గాలిలో విషపు చాయలు






**అల్లాదుర్గం మే 26 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం మండలంలో వరికోతలు పూర్తయిన పొలాలన్నీ నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. రైతులు తదుపరి పంట వేసేందుకు తొందరపడి వరిగడ్డిని, కొయ్యలను పొలంలోనే తగులబెడుతుండడంతో పుడమి తల్లి అగ్నికి ఆహుతవుతోంది. దీంతో భూసారం క్రమంగా క్షీణించి, పర్యావరణం కలుషితమవుతోంది. వరికొయ్యలు కాల్చడం వల్ల భూమి పైపొరలో ఉండే సూక్ష్మజీవులు, వానపాములు పూర్తిగా నశిస్తున్నాయి. నేలకు బలాన్నిచ్చే నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు వేడికి ఆవిరైపోతున్నాయి. ఫలితంగా భూమి గట్టిపడి నిస్సారంగా మారుతోంది. ఒకసారి కాల్చిన భూమి తిరిగి సారవంతం కావడానికి ఏళ్లు పడుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గడ్డి కాలుతున్నప్పుడు వెలువడే కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్ వాయువులు గాలిని విషతుల్యం చేస్తున్నాయి. దీంతో పొలాల పక్కన నివసించే ప్రజలకు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులకు శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయి. పక్షులు, చిన్న జీవులు కూడా ఈ మంటల్లో చిక్కుకుని మాడిపోతున్న దృశ్యాలు కలచివేస్తున్నాయి. ప్రతి ఏటా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా క్షేత్రస్థాయిలో మార్పు రావడం లేదు. రైతులకు యంత్రాలపై సబ్సిడీ, సకాలంలో అందుబాటులో ఉంచితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల సూచన**

ఈ విషయంపై గ్రామ వ్యవసాయ అధికారి అమృతు రావు మాట్లాడుతూ, "రైతులు తాత్కాలిక లాభం కోసం వరికొయ్యలు కాల్చడం మానుకోవాలి. రోటవేటర్, స్ట్రా చాపర్ వంటి యంత్రాలతో వాటిని భూమిలోనే కలియదున్నితే అద్భుతమైన సేంద్రియ ఎరువుగా మారుతుంది. దీనివల్ల భూమి బలం పెరిగి, రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుంది. పుడమి తల్లిని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని సూచించారు.

# అంతా నా ఇష్టం"

- గ్రామ కార్యదర్శుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం
- నిబంధనలకు నీళ్లు.. ప్రజలకు ఇబ్బందులు
- సమాధానం చెప్పని పై అధికారులు

**కొండపాక, మే 26 (ప్రజా జ్యోతి):**
గ్రామపంచాయతీ కార్యదర్శుల వ్యవహార శైలిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు సమయపాలన పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం ఆలస్యంగా వచ్చి మధ్యాహ్ననికే వెళ్లిపోతుండడంతో గ్రామస్థులు చిన్న చిన్న పనులకే రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

**గ్రామాల్లో ఉండాల్సిన కార్యదర్శులు ఎక్కడ..?**

నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ కార్యదర్శులు తాము పనిచేసే గ్రామాల్లోనే అందుబాటులో ఉండాలి. కానీ చాలా చోట్ల కార్యదర్శులు గ్రామాల్లో నివసించకపోవడం, ప్రజలకు అందుబాటులో లేకపోవడం సమస్యగా మారింది. ఉదయం 10 గంటల తర్వాత కార్యాలయాలకు వచ్చి రెండు మూడు గంటలకే వెళ్లిపోతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రజా సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత పనులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పత్రాల కోసం ప్రజలకు చుక్కలు**

జనన, మరణ ధృవపత్రాలు, ఇంటి పన్నులు, భవన అనుమతులు వంటి పనుల కోసం వచ్చిన ప్రజలను అనవసర కారణాలు చూపిస్తూ తిప్పలు పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఏ చిన్న పని కావాలన్నా కొర్రీలు పెట్టడం, పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పించడం సాధారణమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని బందారం గ్రామంలో మరణ ధృవపత్రం కోసం నాలుగు నెలలుగా బాధితులు తిరుగుతున్న ఘటన వెలుగుచూసింది. దీనిపై ప్రశ్నిస్తే "ఇచ్చే రూల్స్ నాకు లేవు" అంటూ కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు గ్రామస్థులు ఆరోపించారు. సోమవారం బాధితులు కార్యదర్శిని నిలదీయగా, కొండపాక ఎంపీడీవోను సంప్రదించగా "ఎంపీడీవో అందుబాటులో లేరు, వచ్చిన వెంటనే సమస్య పరిష్కరిస్తాం" అని సిబ్బంది తెలిపినట్లు సమాచారం. గజ్వేల్ డీఎల్పీవోను వివరణ కోరగా "జిల్లా అధికారికి ఫిర్యాదు చేయండి" అని సూచించినట్లు గ్రామస్థులు తెలిపారు.

**వెంచర్లకు గ్రీన్ సిగ్నల్... ఆరోపణల వెల్లువ**



కొన్ని గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వెలుస్తున్నప్పటికీ, వెంచర్ యజమానుల నుంచి వసూలు చేసుకుని అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని దుద్దెడ, కొండపాక, వెలికట్ట, కుకునూరుపల్లి, తిమ్మారెడ్డిపల్లి, లకుడారం, మర్పడగ గ్రామాల్లో అనుమతి లేని వెంచర్లు వందల సంఖ్యలో ఉన్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలో సర్పంచులు లేని సమయంలో "అన్నీ మేమే చూసుకుంటాం" అంటూ కొందరు కార్యదర్శులు వెంచర్ యజమానులతో మమేకమై అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి కోరితే "వెంచర్‌కు అనుమతి లేదు" అంటూ తిరస్కరిస్తున్నారని, అయితే భారీ మొత్తంలో డబ్బులు ఇస్తేనే అనుమతులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**సర్పంచులను పక్కనపెట్టి ఏకపక్ష తీరు**

గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన సర్పంచులను పక్కనపెట్టి కొందరు కార్యదర్శులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామస్థుల అభిప్రాయాలను పట్టించుకోకుండా అధికార ధోరణితో వ్యవహరిస్తుండటంతో ప్రజల్లో అసహనం పెరుగుతోంది.

**స్పందించాలి ఉన్నతాధికారులు**

గ్రామస్థులకు అందుబాటులో లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామపంచాయతీల్లో పారదర్శక పాలన తీసుకువచ్చి ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని కోరుతున్నారు.


# ధాన్యం కొనుగోలలో ఇబ్బందులు లేవు

- గ్రామ సర్పంచ్ పన్యాల ప్రవీణ్ రెడ్డి
- పెద్దమాసంపల్లి గ్రామంలో 20 లారీల ధాన్యం మిల్లులకు తరలింపు

**తొగుట, మే 26 (ప్రజాజ్యోతి):**
తొగుట మండలం పెద్దమాసంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగుతున్నాయని గ్రామ సర్పంచ్ పన్యాల ప్రవీణ్ రెడ్డి తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో పెద్దమాసంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉపసర్పంచ్ బోయిని శ్రీనివాస్ తో కలిసి గ్రామ సర్పంచ్ పన్యాల ప్రవీణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు నాయకులు రైతుల ముసుగులో రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే దాదాపు గ్రామం నుండి 20 లారీల వరకు వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. కొందరు గ్రామంలో కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న నిర్వాహకులపై ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ప్రతిరోజు అధికారులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామం నుండి వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, దాదాపుగా కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకున్న క్రమంలో రాజకీయ కక్షతో రైతులను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. రైతులను భయభ్రాంతులకు గురి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్య పడవద్దని వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల కోసం ఎందాకైనా వెళ్తాం

- నూతన బోర్ల మంజూరు కోసం కలెక్టర్కు వినతి పత్రం
- మా కాలనీలలో మంచినీటి సమస్య రానివ్వం
- బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు





**తాండూరు మే 26 ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల కోసం ఎందాకైనా వెళ్తామని తాండూరు మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అనిల్, ఇర్షాద్, యోగనందు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, ఏజాజ్‌లు పేర్కొన్నారు. మంగళవారం రోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారిని కలిసిన కౌన్సిలర్లు, నాయకులు తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారం కోసం నూతన బోర్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించినట్లు చెప్పారు. తాండూరు మున్సిపాలిటీలో లోని సమావేశపు హాల్ నందు ఇదివరకు జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రతి వార్డుకు రెండు కొత్త బోర్లు మంజూరు చేయాలనే నిర్ణయాన్ని అందరూ ఆమోదించడం జరిగిందని చెప్పారు. అయితే ప్రస్తుతం మాత్రం దీనికి విరుద్ధంగా అధికార కాంగ్రెస్ పార్టీ, మున్సిపల్ అధికారులు తీసుకున్నా నిర్ణయం సరైంది కాదని గుర్తు చేశారు. ఇట్టి సమస్యపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారిని కలిసి వినతి పత్రం సమర్పించడంతో సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. ప్రస్తుత వేసవిలో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య కోసం తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అదేవిదంగా మిషన్ భగీరథ నీటి సరఫరా కూడా సరిగా లేదని వివరించినట్లు చెప్పారు.

# మహిళా సంఘాలతో పేద మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మీర్ సమీనా తాహేర్ అలీ





**పరిగి, మే 26 (ప్రజాజ్యోతి) :** పట్టణ ప్రాంతాల్లోని పేద, నిరుపేద మహిళలను గుర్తించి కొత్తగా పొదుపు సంఘాలు ఏర్పాటు చేయడం ద్వారా వారి జీవనోపాధులను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని 13వ వార్డు కౌన్సిలర్ సమీనా తాహేర్ తెలిపారు. మహిళలకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించడం, స్వయం ఉపాధి అవకాశాలు అందించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో నూతన మహిళా పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేశారు. మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) లావణ్య ఆధ్వర్యంలో గ్రూపు కార్యవర్గాన్ని నియమించి సభ్యులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహిళా సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, మహిళ సమాఖ్యలు, పట్టణ సమాఖ్యలు, స్త్రీ నిధి వడ్డీ లేని రుణాలు సహా ఇతర ఆర్థిక సహాయ పథకాల ద్వారా మహిళలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా సంఘాలు పొదుపు అలవాటు పెంపొందించుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని ఆకాంక్షించారు.

# మలితరం ఇవిటోల్ విమానం జెన్-2 ఆవిష్కరణ



**హైదరాబాద్, మే 26 (ప్రజా జ్యోతి):** బ్లజ్ ఏరోస్పేస్ నాలుగేళ్ల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ తర్వాత తన మలితరం ఇవిటోల్ విమానం జెన్-2ను ఆవిష్కరించినట్లు బ్లజ్ ఏరోస్పేస్ కంపెనీ ఫౌండర్, సీఈఓ అమర్ శ్రీ వత్సవాయ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండియా పార్ట్నర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ ఆంధ్ర, ఐడియాస్ప్రింగ్ క్యాపిటల్ మేనేజింగ్ పార్ట్నర్ నాగనంద్ దొరస్వామి లతోకలసి ఆయన మాట్లాడుతూ ఇది కంపెనీ రూపొందించిన ప్లాట్ఫారమ్ ఆర్కిటెక్చర్ వంటిస్ ఆధారంగా వచ్చిన తొలి కమర్షియల్ గ్రేడ్ విమానం అన్నారు. జెన్-2 విమానం 200 కిలోలకుపైగా పేలోడ్ మోసే సామర్థ్యంతో, 500 కిలోలలోపు టేకాఫ్ వెయిట్ కలిగి ఉందని తెలిపారు. పూర్తిగా ఎలక్ట్రిక్ శక్తితో పనిచేసే ఈ విమానం ప్రస్తుతం ఫ్లైట్ టెస్టింగ్ దశలో ఉందని, దీన్ని హెవీ పేలోడ్ లాజిస్టిక్స్ కోసం రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో హైడ్రోజన్-ఎలక్ట్రిక్ టెక్నాలజీతో దీర్ఘదూర ప్రయాణికుల విమానాలను 2027-28 నాటికి తీసుకురావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

# పారాచూట్ నుంచి అడ్వాన్స్డ్ ప్రోటీన్ షాంపూ విడుదల



**హైదరాబాద్, మే 26 (ప్రజా జ్యోతి) :** దేశంలోని ప్రముఖ ఎఫ్ఎంజీసీ కంపెనీలలో ఒకటైన మారికో లిమిటెడ్, పారాచూట్ అడ్వాన్స్డ్ ప్రోటీన్ షాంపూ విడుదలతో హెయిర్ క్లెన్సింగ్ విభాగంలోకి ప్రవేశించిందని మారికో లిమిటెడ్ కోర్ బిజినెస్ ఇండియా సీఈఓ ఆశిష్ గోపాల్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేరీకో లిమిటెడ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ విక్రమ్ కర్వాల్ ఆయన మాట్లాడుతూ ఈ కొత్త ప్రోటీన్ షాంపూ శ్రేణి కొబ్బరి, సహజ పదార్థాల గుణాలను కలిగి ఉందన్నారు. ఇది కేశ సంరక్షణ విభాగంలో ఈ బ్రాండ్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. గత కొన్నేళ్ళుగా మారికో తన కేటగిరీని గణనీయంగా విస్తరించడంలో భాగంగా, హెయిర్-క్లెన్సింగ్ ఫార్మాట్‌లో పారాచూట్ అడ్వాన్స్డ్ కోకోనట్‌ను విడుదల చేసిందన్నారు. పారాచూట్ అడ్వాన్స్డ్ షాంపూ, సహజ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీరుస్తుందన్నారు. ఇది, ప్రయోజనకరమైన, కొబ్బరి ఆధారిత ఆవిష్కరణలను పరిచయం చేయాలనే మారికో నిబద్ధతను ప్రదర్శిస్తుందని తెలిపారు.

# కరెంట్ తీగలు తెగిపడ్డ విద్యుత్ శాఖ అధికారులకు సోయిలేదు

- దాహం తీర్చుకునేందుకు వెళ్లిన గోమాత మృతి - పెను ప్రమాదం తప్పిందన్న గోనూర్ రైతు గోపాల్ రెడ్డి



**తాండూరు మే 26 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గోనూర్ గ్రామ శివారులోని వాగు వద్ద తెగిపడ్డ విద్యుత్ తీగలకు సరఫరా నిలిపివేయకపోవడంతో ఓ (గోమాత)ఆవు మృతిచెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గోనూర్ గ్రామానికి చెందిన రైతు ఉడిమేశ్వరం గోపాల్ రెడ్డి రూ 50 వేల విలువ చేసే ఓ అవును పెంచుకున్నట్లు చెప్పారు. రెండు నెలల క్రితం నుంచి రోజుకు 5 లీటర్ల మేరకు పాలు ఇవ్వడంతో కొంత పాలు అవసరాలకు తీసుకోగ మరి కొంత పాలు విక్రయించడంతో జీవనోపాధి పొందే వారమని చెప్పారు. రోజు మాదిరిగానే అవును మేత కోసం తీసుకెల్లగా సమీపంలోని వాగులో ఉన్న నీటితో దాహం తీర్చుకునేందుకు వెళ్లిందని చెప్పారు. అప్పటికే తెగిపడ్డ విద్యుత్ తీగలకు కరెంట్ సరఫరా ఉండటంతో దాహం తీర్చుకునేందుకు వెల్లిన ఆవు కు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు చెప్పారు. ఇది గమనించిన రైతు గోపాల్ రెడ్డి విద్యుత్ శాఖ ,అలాగే వెటర్నరీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న విద్యుత్ శాఖ, వెటర్నరీ అధికారులు కూడా ఇబ్బందికి గురయ్యారని చెప్పారు. తెగిపోయి నేలపైన పడ్డ విద్యుత్తు తీగలకు కరెంట్ సరఫరా ఉండటం ఎంతో ప్రమాదకరమైన ఘటమని గుర్తు చేశారు. దీంతో కళ్లకు కట్టినట్లు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే పాలిచ్చే ఆవు మృతి చెందిందని నిర్ధారించుకున్నట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై మృతి చెందిన గోవును సమాధి చేసినట్లు వివరించారు.

# పేదల ఆరోగ్యానికి పెద్దపీట

పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి







**పరిగి, మే 26 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్‌రే యూనిట్‌ను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. డిజిటల్ ఎక్స్‌రే యూనిట్ ద్వారా రోగులకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలు అందనున్నాయని చెప్పారు. అదేవిధంగా రూ.27 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అత్యవసర చికిత్స, డయాలసిస్ సహా పేద ప్రజలకు అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆస్పత్రిని అత్యున్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేధావుల గొంతు నొక్కొద్దు

- ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసులు వెంటనే ఉపసంహరించాలి - అరెస్ట్ ప్రయత్నాలు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు : సీపీఎం హెచ్చరిక



**పరిగి, మే 26 (ప్రజాజ్యోతి) :** ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ కే.నాగేశ్వర్‌పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి అని సీపీఎం పరిగి ఏరియా కమిటీ తీవ్రంగా ఖండించింది. పరిగిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినందుకు మేధావులను లక్ష్యంగా చేసుకోవడం ప్రమాదకర ధోరణి అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టులు, మేధావులు సమాజంలో జరుగుతున్న పరిణామాలను విశ్లేషించి ప్రజల ముందుకు తీసుకురావడం వారి రాజ్యాంగబద్ధ హక్కు అని అన్నారు. ప్రభుత్వాల పనితీరుపై విమర్శలు చేయడం నేరం కాదని, భిన్నాభిప్రాయాలను అణచివేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగించడం ఫాసిస్టు ధోరణికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతి గొంతును బెదిరింపులు, తప్పుడు కేసులు, అరెస్టులతో మౌనం చేయాలని చూడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే మేధావులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, కానీ విమర్శలను సహించలేక కక్షసాధింపు చర్యలకు దిగడం దుర్మార్గమని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్ పోలీసులు తెలంగాణలో అక్రమ చర్యలకు పాల్పడకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు భద్రత కల్పించాలని కోరారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులు, మేధావులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ హబీబ్, ఎహ్. సత్యయ్య, సీఎహ్. సత్యయ్య, శేఖర్, లాలయ్య, ఆసిద్, మాహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌పై అక్రమ కేసులు

అరెస్ట్ ప్రయత్నాలు వెంటనే నిలిపివేయాలి




**యాలాల్ మే 26 ప్రజా జ్యోతి :** మేధావుల గొంతు నొక్కే ప్రయత్నాలను కేవీపీస్ తీవ్రంగా ఖండిస్తుంది. అరెస్ట్ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులు ఉద్యమిస్తాయి. కేవీపీస్ జిల్లాప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య యాలాల ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు, మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్‌పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి అనికేవీపీస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినందుకు మేధావులను లక్ష్యంగా చేసుకోవడం అత్యంత ప్రమాదకర ధోరణి అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టులు, మేధావులు సమాజంలో జరుగుతున్న పరిణామాలను విశ్లేషించి ప్రజల ముందుకు తీసుకురావడం వారి రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు.

ప్రభుత్వాల పనితీరుపై విమర్శలు చేయడం నేరం కాదని, భిన్నాభిప్రాయాలను అణచివేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగించడం ఫాసిస్టు ధోరణికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతి గొంతును బెదిరింపులు, తప్పుడు కేసులు,అరెస్టులతో మౌనం చేయాలని చూడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే మేధావులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,కానీ విమర్శలను సహించలేక కక్షసాధింపు చర్యలకు దిగడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ పోలీసులు తెలంగాణలో అక్రమ చర్యలకు పాల్పడకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు భద్రత కల్పించాలని కోరారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూసే నిరంకుశ పాలకుల ప్రయత్నాలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా కేవీపీస్ ప్రజాస్వామ్య శక్తులు, మేధావులు,ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాయని స్పష్టం చేశరు.

# ఐకెపి వివోఎలా బకాయిలను వెంటనే విడుదల చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మైపాల్



**మోమిన్ పేట మే 26 (ప్రజా జ్యోతి) :** ఐకెపి వివోఎలా బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మహిళా సమైక్య కార్యాలయ ఆవరణలో ఐకెపి వివో ఏలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సంఘాల బలోపేతానికి ఏపీ కొనుగోలు కేంద్రాల నిర్వహణకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న తమను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న కనీస సమస్యలను పరిష్కరించకుండా కేవలం మాటలతోనే కాలం వెళ్లాదిస్తున్నారని దయ బట్టారు వివోఏలకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఎలా మండల అధ్యక్షురాలు పవిత్ర, మల్లేశం, పోచమ్మ, రేష్మ శశికళ, రిబికా మమత తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించదు

- ప్రజా ప్రభుత్వం అంటే రైతుల భూములు లాక్కోవడమా?
- మండిపడ్డ తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53 56 డివిజన్ల బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహ రెడ్డి.



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 26 (ప్రజాజ్యోతి) :** రైతుల ఊసురుపోసుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 53 56 డివిజన్ల బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కోహెడ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 167/7 లోని 239 ఎకరాల్లో రైతుల భూములను బలవంతంగా లాక్కుంటూ నిర్మించతల పెట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కోసం తమ భూములను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో తమకు న్యాయం చేయాలంటూ ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్న రైతులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భూమి కోల్పోయిన రైతులకు ప్రతి ఎకరానికి 500 చదరపు గజాల స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పోలీసుల తీరుకు నిరసనగా వారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ పోలీసుల అరెస్టులతో రైతుల ఆవేదనను చల్లార్చలేరని, రైతులతో పెట్టుకున్న ప్రభుత్వాలు భూస్థాపితం అయ్యాయన్నారు. రైతులకు న్యాయం చేయమని అడిగితే తమను టెర్రరిస్టులుగా చూస్తూ బలవంతంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ తమ నిరసన ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త అశోక్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, సీనియర్ నాయకులు కొత్త రామ్ రెడ్డి, బాచిగాళ్ళ రమేష్, బాల్‌దేవ్ రెడ్డి,నోముల కార్తిక్ గౌడ్,సనేం అర్జున్ గౌడ్, తూళ్ల నరసింహ గౌడ్, మల్లెల ప్రేమ్ సాయి, నందగిరి సురేష్, మారగోని విశాల్ గౌడ్, మోహన్ గౌడ్ , భరత్ రెడ్డి, నిట్టు శివ, యటెల్లి శేఖర్ రెడ్డి, నిఖిల్ చారీ తదితరులు పాల్గొని అరెస్ట్ కావడం జరిగింది.



# కోహెడలో ఇంటర్నేషనల్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్

- తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టిన రైతులు
- అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు
- రైతులు ఆందోళన చేయాల్సిన అవసరం, ఆందోళన చెందాల్సిన పనిలేదు
- భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తాం





**అబ్దుల్లాపూర్ మెట్టు మే 26 (ప్రజాజ్యోతి) :** కోహెడ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 167/7లోని 239 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీకి 239 ఎకరాలు,ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు నాలుగు ఎకరాలు,ప్రక్కనే సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో ఫిషరీస్ కు సంబంధించిన నిర్మాణం ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు పక్కనే గల కోహెడ గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 167/7లోని ప్రభుత్వ భూమిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, మల్కాజ్ గిరి సిపి బడుగుల సుమతి, ఎల్బీనగర్ డిసిపి అనురాధ,ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని ఇదే విషయాన్ని తాము ఆయన దృష్టికి ముందుగానే తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఉదయం రైతులు వచ్చి తన ముందు ఆందోళన చేపట్టారని, ఇక్కడ పొజిషన్లో ఎంత మంది రైతులు ఉన్నారు. సర్టిఫికెట్లు ఉన్న రైతులు ఎంతమంది అనే విషయాలను ఆర్డిఓ పరిశీలిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమి వద్ద రైతులు ఆందోళన చేపడితే పోలీసులు చట్టపరంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని, అరెస్టు చేసిన రైతులను వదిలి పెట్టాలని నేను మాట్లాడతానని చెప్పడం జరిగిందన్నారు. ఏ రాజకీయ పార్టీలు రెచ్చగొట్టిన రెచ్చిపోవద్దని ఇది తెలంగాణ రాష్ట్రానికి మార్కెట్ మణిహారంగా అవుతుందన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ జూన్ నెల 3న ఇంటర్నేషనల్ మార్కెట్ కు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. 2007 నుండి కూడా ఈ భూమి ప్రభుత్వం ఆధీనంలోనే ఉందన్నారు. ఇంటర్నేషనల్ మార్కెట్ ఇక్కడ ఏర్పాటు జరిగితే రైతులకు, పట్టణవాసులకు మేలు జరుగుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఏర్పాటుతో రాకపోకలు కూడా సులభతరం అవుతుందన్నారు. రైతుకు నష్టం వాటిల్లకుండా కాపాడుకుంటామని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని,అదే సమయంలో అభివృద్ధి కూడా ముఖ్యమన్నారు. అనంతరం మల్కాజ్ గిరి సిపి బడుగుల సుమతి మాట్లాడుతూ జూన్ నెల 3న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని అందుకు పోలీసు శాఖ నుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రెవిన్యూ అధికారులకు, స్థానిక రైతులకు, స్థానికులకు,రాష్ట్రం నలుమూల నుండి వచ్చే రైతులకు, ప్రజా ప్రతినిధులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సంఘీ టెంపుల్ చౌరస్తాలో పార్కింగ్ కోసం 30 ఎకరాల భూమి కోసం కలెక్టర్ ను సంప్రదించడం జరిగిందన్నారు. సుమారు 30 ఎకరాల స్థలంలో సీఎం ప్రోగ్రాం కు ఎలాంటి ఆటంకాలు లేకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలీసుల నుండి ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మణిహారంగా నిలవబోతున్న ఈ మార్కెట్ కు పోలీసు శాఖ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి అనురాధ, ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్,వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ, అబ్దుల్లాపూర్ మెట్టు తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర్ చారి, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు తమకు న్యాయం చేయాలంటూ స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి విన్నవించుకున్న పట్టించుకోలేదని,ఆందోళన చేస్తున్న సుమారు 45 మంది రైతులను పోలీసులు అరెస్టు చేసి నాగోల్ పోలీస్ స్టేషన్ కు తరలించారని,అందులో చిన్నారులు,వృద్ధులు, బీపీ షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారు ఉన్నారని, వెంటనే విడుదల చేస్తామని చెప్పి ఇంతవరకు పంపించలేదని సాంఘి టెంపుల్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న మరో నలుగురు రైతులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ధాన్యం కొనుగోలులో రాష్ట్రం విఫలం

- ప్రతిపైసా కేంద్రమే ఇస్తున్నా...ఎందుకీ వైఫల్యం
- పొరపాట్లను సరిదిద్దుకుని రైతుల ఇబ్బందులను తీర్చండి
- రాష్ట ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన

కరీంనగర్ బ్యూరో, మే 26 (ప్రజాజ్యోతి )
ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్ల కొనుగోలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చేతగావడం లేదని మండిపడ్డారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను



ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే "రైతు గోస బీజేపీ భరోసా" పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో యాత్ర చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం 1 కోటి 39 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ భవనం రెండో అంతస్తు నిర్మాణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. వీటితోపాటు కార్మిక ఆరోగ్య సంక్షేమ భవన పునరుద్ధరణ, షెడ్ల మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. వడ్ల కొనుగోలు అంశంపై మీడియా అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పై విధంగా స్పందించారు. ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. "వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే. మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోంది. అయినా ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమవుతోంది."అని విమర్శించారు. ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని సూచించారు. "ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజను కొనుగోలు చేయండి. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వండి. పొరపాట్లు జరిగిన చోట గుర్తించి వెంటనే సరి చేసుకుని వడ్లను కొనుగోలు చేయాలి. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు బీజేపీ రైతు గోస బీజేపీ భరోసా పేరుతో యాత్రలు చేస్తున్నాం."అని తెలిపారు.

## బాలల సంరక్షణ కమిటీ సమావేశం

చొప్పదండి, మే 26 ( ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలం ఆర్నకొండలో మంగళవారం గ్రామ బాలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని, నష్టదాయకమని వివరించారు. ఆడపిల్లలకు 18 సం.లోపు, మగ పిల్లలకు 21 సం.లోపు పెళ్లిళ్ళు



చేయరాదని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి , కార్యదర్శి రాజశేఖర్, పాస్టర్ ప్రసాద్,అంగన్వాడి టీచర్ లు లక్ష్మీ, సరోజ, మనీషా, ఆశ కార్యకర్త మంజుల పాల్గొన్నారు.

## రైతువిజ్ఞానాకేంద్రంప్రారంభించిన ప్రభుత్వ విప్

వేములవాడ,మే,26:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలోని సి నా రె కళమందిరంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ వి శ్వవిద్యాలయం,తెలంగాణ రైతు విజ్ఞాన



కేంద్రంనుప్రారంభించిన వే ములవాడఎమ్మెల్యేరాష్ట్రప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హాజరైన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దస్ జానయ్య మున్సిపల్ చై ర్మన్ పుల్కాం రాజు మార్కెట్ క మిటీ చైర్మన్ రొండి రాజుమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రా కేష్ కౌన్సిల్లర్లు తూము మధు తో ట రాజు అధికారులు ప్రజలు కాం గ్రెస్ నాయకులుపాలుగొన్నారు.

## రాజన్నపేటలో తాటివనం దగ్ధం - గీత కార్మికుల ఉపాధికి ముప్పు

బోయినిపల్లి,మే26 ( ప్రజాజ్యోతి):
బోయినిపల్లి మండలం, రాజన్నపేట గ్రామ శివారులో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో వందకు పైగా తాటి చెట్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటనతో గీత కార్మికులుగా జీవనం సాగిస్తున్న గౌడ కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు నాగుల ఆగయ్య మాట్లాడుతూ.. తాటి



చెట్లపైనే కుటుంబాల ఉపాధి ఆధారపడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని కోరారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరిపి పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జాగ్రత్తలతోనే కీళ్లు, మోకాళ్లు, నడుం నొప్పులకు దూరం...

- కరీంనగర్ మెడికవర్ వైద్యుల సూచన

కరీంనగర్ టౌన్, మే 26 (ప్రజాజ్యోతి ) శారీరక శ్రమ, సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పు వంటి జాగ్రత్తలతోనే కీళ్లు, మోకాళ్లు, నడుం నొప్పులను దరిచేరకుండా చేయవచ్చని మెడికవర్ వైద్యులు సూచించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం కట్టరాంపూర్‌లోని గిద్దెపెరుమాండ్ల టెంపుల్ మైదానంలో హెల్త్‌టాక్, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్, న్యూరోసర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ... వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, ఎక్కువసేపు కూర్చొని పనిచేసేవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీర బరువు నియంత్రణ, కాల్షియం అధికంగా ఉండే ఆహారం, నిత్యవ్యాయామం ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు, వెన్నెముకకు తగిలే గాయాలు అత్యంత ప్రమాదకరమని, గాయం అయిన తర్వాత వాంతులు, మూర్ఛ, అధిక తలనొప్పి, మాట్లాడడంలో ఇబ్బంది, చేతులు లేదా కాళ్లు సరిగా పనిచేయకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అనేక మంది ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్షలు చేయించుకోలేకపోవడం జరుగుతుందని,



అలాంటి వారికి ఈ తరహా ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని వైద్యులు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి పైగా రోగులకు వైద్యులు సేవలు అందించారు. రోగులకు షుగర్, బీపీ, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందించారు. అదే విధంగా కమాన్‌రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా... బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్రాంచ్ మేనేజర్ జయప్రకాశ్, ఆపరేషన్ మేనేజర్ ఎం.రవి, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, అబ్దుల్ వకీల్, శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో కరీంనగర్ ను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలి:

కరీంనగర్ బ్యూరో,మే 26 (ప్రజాజ్యోతి ) బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గాన్ని తెలంగాణలోనే





అగ్రస్థానంలో నిలపాలని మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. గులాబీ బాస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.కరీంనగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈసారి సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబాన్ని సభ్యత్వ నమోదులో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు వాటి అమలులో విఫలమై ప్రజలను నిరాశపరుస్తోందని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని, రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండూరి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత తెలంగాణకు కృషి చేయాలి

జిల్లా సంక్షేమ అధికారిణి సరస్వతి

మానకొండూర్, మే 26( ప్రజాజ్యోతి ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని "బాల్య వివాహ రహిత తెలంగాణ" అనే



కార్యక్రమాన్ని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానకొండూరు మండలం అన్నారం గ్రామపంచాయతీలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి సరస్వతి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బాల్య వివాహం-బతుకు ఆగం" అనే నినాదంతో,18 సంవత్సరాలు అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు అబ్బాయికి నిండే అంత వరకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం నేరమని అన్నారు. ఎవరైనా బాల్య వివాహాన్ని ప్రోత్సహించినా, జరిపించినా శిక్షకు అర్హులని, ఎవరికైనా బాల్య వివాహం జరుగుతున్నట్టు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. బాల్య వివాహ రహిత తెలంగాణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిధిలో బాల్య వివాహ నిరోధం, నిర్మూలనకు సంబంధించిన తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారు, వార్డు సభ్యులు, సిడిపిఓ, రెవెన్యూ ఇన్స్పెక్టర్,సూపర్వైజర్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్,డి హెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్, సఖీ పారామెడికల్ సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# విద్యార్థుల్లో టెక్నాలజీ నైపుణ్యాల పెంపుకు ఏఐ రోబోటిక్స్ శిక్షణ దోహదం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గ్రామీణ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్య అందించడం లక్ష్యం
- ఏ ఐ, రోబోటిక్స్ రంగాల్లో విద్యార్థులు రాణించేలా ప్రత్యేక శిక్షణ

పెద్దపల్లి ప్రతినిధి, మే-26 ప్రజా జ్యోతి; ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ మరియు డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి నిర్వహించిన "సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఏ ఐ, రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్" ఎంతో దోహదపడిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. టి-ఫైబర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుండి మే 26 వరకు నెల రోజులపాటు మంథని, పెద్దపల్లి, రామగుండం మరియు సుల్తానాబాద్ కేంద్రాలలో నిర్వహించగా, మొత్తం 312 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో ఆరు రోజుల పాటు కంప్యూటర్, ఏ ఐ రోబోటిక్స్ మరియు డిజిటల్ స్కిల్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన "పెద్దపల్లి జిల్లా ఏ ఐ & రోబోటిక్స్ స్టూడెంట్ షోకేస్ – 2026" లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు ప్రాంతాల నుండి ఎంపికైన విద్యార్థులు తమ ప్రాజెక్టులు, రోబోటిక్స్ నమూనాలు, AI ఆధారిత వినూత్న ఆలోచనలు మరియు డిజిటల్ స్కిల్స్ ప్రజెంటేషన్లు ప్రదర్శించి ఆకట్టుకున్నారని పేర్కొన్నారు.భవిష్యత్తు సాంకేతికత ఆధారిత ప్రపంచంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్యల పరిష్కార సామర్థ్యం మరియు సాంకేతిక అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఏఐ, రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో రాణించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సర్టిఫికెట్లు మరియు మెమెంటోలు అందజేసి సత్కరించారు.
ల్లా పరిపాలన అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మరియు ఆహ్వానిత అతిథులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# బుధవారంపేట్ బాల్య వివాహాల నివారణపై అవగాహన

రామగిరి, మే 26 (ప్రజాజ్యోతి) :
మండలంలోని బుధవారంపేట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేతిరి అక్షయ వివాహానికి



సంబంధించి ఆధార్, ఎస్ఎస్‌సీ ధ్రువపత్రాలను పరిశీలించి ఆమెకు 19 సంవత్సరాలు పూర్తి అయినట్లు నిర్ధారించారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో పేరెంట్స్ తయారుచేసిన ప్రత్యేక వంటకాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రాకేష్, చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, జ్యోతి, ఎంజాల సతీష్, ప్రణయ్, మాటేటి శ్రీనివాస్, మణెమ్మ, శ్రీనివాస్, రాము, కన్నూరి కొమురయ్య, విద్యార్థులు, పేరెంట్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ ను కలిసిన వేముల వాడఅనువంశిక అర్చకులు

వేములవాడ,మే,26:ప్రజాజ్యోతి.
తెలంగాణ లోని దేవాలయాలలో రద్దు చేయబడిన అనువంశిక అర్చకులహక్కులను పునరుద్ధరించాలని కోరుతూ వేములవాడ బ్రాహ్మణ అనువంశిక అర్చక కు టుంబాలు సభ్యులు వేములవా డ బ్రాహ్మణ భాగ్యనగర సమితి నాయకులు బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం లనుకలిసిమంగళ వారం బ్రాహ్మణ పరిషత్ భవనంలోవినతిపత్రం సమర్పించారు.



దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యపై ముఖ్యమంత్రి ని ఒప్పించి అనువంశిక హక్కుల పునరుద్ధరణకు కృషి చేయాలని, తద్వారా బ్రాహ్మణ కుటుంబాల అభ్యున్నతికి సహకరించాలని కోరారు.
ఈ సందర్భంగాబ్రాహ్మణపరిషత్తు చైర్మన్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ వచ్చేనెల జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపైచర్చించిఅనువంశికహక్కుల పునరుద్ధరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా అర్హులైన బ్రాహ్మణులకు పెన్షన్ అందేలాచర్యలుతీసుకుంటున్నామని తెలిపారు.
బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై కూలంకషంగా చర్చించి త్వరలోనే పరిష్కారం లభించేలాచర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వేములవాడ బ్రాహ్మణనాయకులు ఉపాధ్యాయుల సాంబశివుడు, వఝుల సతీష్ శర్మ, వఝుల శ్యాం ప్రసాద్ శర్మ, అడ్వకేట్ వాసాల మర్రి నాగ రాజ శర్మ, దివిన్న గారి శిరీష్ శర్మ, వజ్జల వేణుగోపాల్ శర్మ తదితరు లు పాల్గొన్నారు.

## ఈర్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ జీవీఅర్

రామగిరి, మే 26 (ప్రజాజ్యోతి) :
కల్వచర్ల గ్రామం కురుమపల్లెకు చెందిన శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ షాపు యజమాని ఈర్ల శ్రీనివాస్ అనారోగ్య సమస్యతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి స్పందించి, బేగంపేట గ్రామానికి చెందిన ఎరువుల బస్తాల డీలర్ గుండా శ్రీనివాస్‌తో కలిసి ఈరోజు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను కలిసి ఈర్ల శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. ఈర్ల శ్రీనివాస్ త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షిస్తూ, భగవంతుడు ఆయన్ను సంపూర్ణ ఆరోగ్యంతో ఆశీర్వదించాలని కోరుకున్నారు. ప్రాంత ప్రజలకు, రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఈర్ల శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని స్థానికులు కూడా ఆకాంక్షిస్తున్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై ఏకకాలంలో పోలీసులమెరుపు దాడులు

వేములవాడ,మే,26:ప్రజాజ్యోతి.
వేములవాడ,సిరిసిల్ల,కోనరావుపేట,గంభీరావుపేట,రుద్రంగి,మండలా



ల్లోనిపలువురువడ్డీవ్యాపారుల ఇళ్లపై దాడులుఅధిక వడ్డీలు వసూలుచేస్తూప్రజలనుపీడిస్తున్నవ్యాపారుల ఇండ్లపై సోదాలువడ్డీ వ్యాపారులవద్దకీలకడాక్యుమెంట్లు,ప్రామిసరీనోట్లు,ఖాళీచెక్కులు స్వాధీనంచేసుకున్నపోలీసులువడ్డీవ్యాపారులపైకఠినచర్యలుతీసుకుంటామనిఎస్పీహెచ్చరికచేశారుఅక్రమవడ్డీవ్యాపారులబారినపడిఇబ్బందులుపడుతున్నవారపోలీసులనుసంప్రదించాలనిసూచన

# వరద విపత్తులు ఎదుర్కొనేందుకు
# పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాలు, ముంపు రహదారులు, బలహీన చెరువు కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ముంపు గ్రామాలు, కట్ ఆఫ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి
- విద్యుత్ ప్రమాదాలు, పాత భవనాల కూల్చివేతలు, చెట్ల విరుగుడు ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి
- వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రానున్న వర్షాకాలంలో సంభవించే వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారు లతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ గతంలో ఖమ్మం జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని పేర్కొన్నారు. వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చుని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వరదల సమయంలో అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందు గానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవు తాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సంబంధాలు తెగిపోయే గ్రామాల్లో అవసరమైన నిత్యావసర వస్తువులు ముందుగానే తగినంత నిల్వ ఉంచాలని సూచించారు. కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక వ్యక్తిని నియమించాలని ఆదేశించారు. అన్ని పెట్రోల్ బంకులను అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర ఖర్చుల కోసం సంబంధిత శాఖలకు జిల్లా యంత్రాంగం ముందస్తు నిధులు అందజేస్తుందని, వాటిని బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో అవసరమైన డిమార్కేషన్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు. లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని రహదారులపై గుంతలను పూడ్చాలని, తాగునీటి పైప్‌లైన్‌లకు నష్టం వాటిల్లితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తాళ్లు, టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చుని పేర్కొన్నారు. వాగులు, చెరువులుఎగువ జిల్లాల నీటి మట్టాలు, ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. చెరువు కట్టల్లో బలహీనతలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదల అనంతరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుందని, మున్సిపల్, పంచాయతీ శాఖలు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, తాగునీటి లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో రాకపోకలు నిలిచిపోయే కట్ ఆఫ్ రహదారుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైనచోట్ల డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులను మరింతగా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలను వెంటనే డిమార్కేషన్ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, ముంపుకు గురయ్యే రహదారులను ట్రాక్టర్లతో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. కీలక ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసు సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్షణ చర్యలకు అవసరమైన అన్ని సామగ్రిపై వెంటనే ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయి బృందాల్లో స్థానిక యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. దీంతో వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం మరింత సులభమవుతుందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో కూడా వరదల సమయంలో సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు అన్ని గురుకుల విద్యాసంస్థలను పరిశీలించి ఎక్కడైనా నీటి ముంపు సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరదల సమయంలో ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు విడుదలయ్యే పరిస్థితుల్లో దిగువ మండలాలకు ఇరిగేషన్ శాఖ ముందస్తుగా సమాచారాన్ని అందించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి కొన్ని సందర్భాల్లో వరద నీటి ప్రవాహ వేగం చాలా అధికంగా ఉంటుందని, దీనిని కూడా అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. రాబోయే గంటలో ఎంత మేర వరద వచ్చే అవకాశం ఉందో ముందుగానే అంచనా వేయాలని తెలిపారు. తరలించేందుకు ఇబ్బందిగా ఉండే వృద్ధులను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మధిర ప్రజాజ్యోతి
పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషితో నిధులు మంజూరయ్యాయి. నాగరపాడు గ్రామానికి చెందిన పల్లపోతుల కోటేశ్వరమ్మకు రూ. 20 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, నాగవరప్పాడు కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది చావలి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మధిర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వేగంగా మంజూరవుతున్నాయని తెలిపారు. భట్టి విక్రమార్క నిరంతర కృషి వల్ల అర్హులైన బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందుతోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగవీడు గ్రామ సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్ , పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు కోటా డేవిడ్, నాగబోయిన రామారావు, ఓబుల లక్ష్మారెడ్డి, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటన
# ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి
మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ధనసరి అనసూయ సీతక్క పలు అభివృద్ధి పనుల నిమిత్తం పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల ఏర్పాట్లను డి ఆర్ డి ఏ పి డి కె. శ్రీరామ్, డీపీవో రాంబాబు, డి యల్ పి ఓ విజయకుమారి, వైరా ఏసీపీ సారంగపాణి, డీఆర్‌డీఏ ఏపిడీ ఆర్. జయశ్రీ, సీఐ మధులు తదితర అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు జరగనున్న ప్రదేశాలను అధికారులు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, డిఈ శ్రీనివాసరావు, ఎస్సై రమేష్ కుమార్, ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావు, ఏపీఎం హరినారాయణ, ఎంపీవో శ్రీలక్ష్మి, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, మాజీ సొసైటీ చైర్మన్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, కర్నాటి సుధాకర్ రెడ్డి, రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీను, జాన్ బాషా, వేముల వెంకటేశ్వరావు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# పంట అవశేషాలు కాల్చకండి

- నేలలో కలియదున్నాలి - మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర

బోనకల్, మే 26(ప్రజాజ్యోతి):
పంట అవశేషాలను కాల్చకుండా నెలలోనే కలియదున్నాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర అన్నారు. మంగళవారంమండల పరిధిలో ముష్టికుంట్ల గ్రామంలో వరి, మొక్కజొన్న, పంటల కోత అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియ దున్నడం ద్వారా కలిగే ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయనీ, పంటలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాదు, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయన్నారు. ముఖ్యంగా అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందనీ తెలిపారు. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయనీ, మరో ముఖ్య విషయం ఏమిటంటే ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయే ప్రమాదముందనీ ఈ సందర్భంగా తెలిపారు. నకిలీ విత్తనాల పట్లలి ఆరైతులు అప్రమత్తంగా ఉండాలి. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోండి, బిల్లుపై డీలర్ , రైతు సంతకాలు ఉండాలన్నారు. బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోండి, అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుందన్నారు. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దన్నారు. గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ ప్రభుత్వం గట్టు కరుణ, గౌరవరపు జగదీష్

- మోడీ ప్రభుత్వం వారం రోజుల్లో నాలుగు సార్లు పెట్రోలు ధరలు పెంచింది
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పాలించే అర్హత లేదు - తెలంగాణ రక్షణ సేన








వైరా మే 26 ప్రజా జ్యోతి
దొంద వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలను పాలించే నైతిక హక్కు లేదని వైరా టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ అన్నారు. జెండా పండుగ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో రింగ్ రోడ్డు చౌరస్తానందు తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, మహిళల మధ్య జండా ఎగరవేశారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణతో కలిసి మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండు రోజులకు ఒకసారి పెట్రోల్ ధరలు పెంచి సామాన్య ప్రజల జీవన విధానంపై దెబ్బతీస్తుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా, రైతులను గోసపెడుతుందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలం వెలదీస్తున్నారని అన్నారు. ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన, ఆ రెండు పార్టీలను గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. అంతకుముందు గ్రామ దీపికలు వేతనాల పెంపు కోసం దీక్ష చేస్తున్న విషయం తెలుసుకొని, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ ఇతర నాయకులతో కలిసి గ్రామ దీపికలను పరామర్శించారు. వారి న్యాయమైన హక్కులు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని గట్టు కరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వనం నాగేంద్ర, ఎస్ కే నజీర్, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం వైరా నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె యూసఫ్ ఖాన్, టిఆర్ఎస్ వైరా అధ్యక్షులు గున్నాల సురేష్ గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ సాగర్, పానుగంటి సురేష్, కన్నెగంటి కొండ, ప్రేమ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# దేశంలో అసహజ జనాభా మార్పు

మొదటిపేజీ తరువాయి..

వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

## చొరబాటు దారులూ పారిపోండి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సూచించారు. బంగ్లా ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతమున్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలని దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని.. వారిని తిరిగి తీసుకువెళ్లడం అక్కడి ప్రభుత్వ బాధ్యత అని సువేందు పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైల్లో పెట్టొద్దని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు. వారికి ఆశ్రయమిచ్చి, తిండి పెట్టడానికి వారేమైనా మన బంధువులా అని ప్రశ్నించారు.

# కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు మారాలి

**మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి**

**యూనియన్‌పై సభ్యులకు నమ్మకం కలిగించాలి**

**టీయూడబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 26 (ప్రజాజ్యోతి): మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరచుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో హనుమకొండ జిల్లా నూతన టీయూడబ్ల్యూజే కమిటీ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, కార్యదర్శి ఊటుకూరు సాయిరాం, కోశాధికారి విష్ణువర్ధన్‌లు మీడియా అకాడమీ చైర్మన్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినం



దించిన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ,, జిల్లా కమిటీ ప్రతిపాదన మేరకు జిల్లాలో ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అలాగే హైదరాబాద్‌లో జర్నలిస్టులకు రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో ఆసక్తి గల జర్నలిస్టులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా యూనియన్ కృషి చేయాలని సూచించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా నాయకులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. యూనియన్‌పై ప్రతి సభ్యుడికి నమ్మకం కలిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రమశిక్షణతో పని చేస్తూ సంఘం పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో నిర్వహించనున్న సెమినార్లు, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలను హనుమకొండ జిల్లా యూనిట్‌తో పాటు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులం




దరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా సంఘం కృషి చేస్తుందని, సమస్యలు ఉంటే రాష్ట్ర నాయకత్వానికి నివేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బోల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్ పాల్గొన్నారు.

## అందోలు-జోగిపేట డంపింగ్ యార్డ్‌లో అక్రమంగా చెత్త పారబోత

**రెండు డీసీఎంలను పట్టుకున్న మున్సిపల్ అధికారులు**

**వాహన యజమానికి రూ.40 వేల జరిమానా విధింపు**

అందోలు, మే26, (ప్రజాజ్యోతి): పారబోస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ అధికారులు



అప్రమత్తంగా వ్యవహరించి రెండు డీసీఎంలలో తరలించిన చెత్తను గుర్తించి, సంబంధిత వాహన యజమానికి రూ.40 వేల జరిమానా విధించారు. స్థానికంగా ఇటీవల డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో చెత్త పరిమాణం పెరుగుతుండటంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఇతర ప్రాంతాల నుంచి రెండు డీసీఎంలలో చెత్తను తరలించి డంపింగ్ యార్డ్‌లో పడేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే చర్యలు చేపట్టిన అధికారులు వాహనాలను నిలిపివేసి వివరాలు సేకరించారు. అనుమతులు లేకుండా మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ను వినియోగించడం, ప్రజారోగ్యానికి హానికరంగా



వ్యవహరించడం, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నందుకు సంబంధిత వాహన యజమానికి రూ.40 వేల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడితే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్‌లో అనధికారికంగా చెత్త పారబోస్తే పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, దోమల వ్యాప్తి, కాలుష్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో చెత్త నిర్వహణపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని వెల్లడించారు. స్థానిక ప్రజలు కూడా మున్సిపల్ అధికారుల చర్యలను స్వాగతిస్తూ, బయటి ప్రాంతాల చెత్తను జోగిపేటలో పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమంగా చెత్త తరలింపు జరిగితే వెంటనే సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


## స్కూళ్లు, ఆలయాలకు దూరంగా మద్యం షాపులు

కోల్‌కతా,మే26(ప్రజాజ్యోతి): పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి మంగళవారంనాడు పలు సంక్షేమ, నియంత్రణ చర్యలను ప్రకటించారు. విద్యాసంస్థలు, ఆలయాలకు ఒక కిలోమీటర్ దూరంలోపు మద్యం దుకాణాలపై నిషేధం విధించారు. మహిళలకు ప్రతినెలా ఆర్థిక సాయం, రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీపై చేపలతో కూడిన భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సువేందు అధికారి వివరిస్తూ, స్కూళ్లు, కాలేజీలు, ఆలయాలకు కిలోమీటరు దూరంలోపు మద్యం దుకాణాలను అనుమతించమని చెప్పారు. అన్నపూర్ణ యోజన కింద అర్హులైన మహిళలకు రూ.3,000 ఆర్థికసాయం అందించనున్నామని, మే 27 నుంచి అప్లికేషన్లను సెక్రటేరియట్ నుంచి జారీ చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీతో క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని, రూ.5కే చేపలతో కూడిన భోజనం అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఇందుకోసం 400 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ నుంచి వేరుచేస్తూ ప్రత్యేక ఆయుష్ శాఖను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కాగా, నదియా, నార్త్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో అభివృద్ధి పనుల పురోగతిపై కూడాసమీక్షా సమావేశం జరిపారు.

# అందోల్‌కు విద్యా వరం

**మంత్రి చొరవతో జేఎన్‌టీయూహెచ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల అభివృద్ధికి రూ.57.50 కోట్లు**

అందోలు, మే 26, (ప్రజాజ్యోతి): అందోల్ నియోజకవర్గ విద్యా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో జేఎన్‌టీయ ూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ.57.50 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో అందోల్ నియోజకవర్గం విద్యా రంగంలో కొత్త దిశగా అడుగులు వేయనుందని స్థానిక ప్రజలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులతో కళాశాలకు ఆధునిక అకాడెమిక్ భవనాల నిర్మాణం, బాలుర, బాలికల కోసం ప్రత్యేక హాస్టళ్ల ఏర్పాటు, అతిథుల కోసం గెస్ట్ హౌస్ సదుపాయాలు, శాశ్వత క్యాంపస్ అభివృద్ధి వంటి కీలక పనులు చేపట్టనున్నారు. దీంతో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రావడంతో పాటు పరిశోధన, నాణ్యమైన విద్యకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది.



**విద్యా రంగంలో అందోల్‌కు కొత్త గుర్తింపు :**

ప్రస్తుతం ఉన్న తాత్కాలిక సదుపాయాల స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన శాశ్వత క్యాంపస్ ఏర్పాటవుతుండటంతో జేఎన్‌టీయూహెచ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు పొందనుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుంది. మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్య, వైద్య రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఇప్పటికే వైద్య సేవల విస్తరణ, ఆరోగ్య మౌలిక వసతుల పెంపు వంటి చర్యలు చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడు విద్యా రంగానికీ భారీగా నిధులు కేటాయించడం విశేషంగా మారింది.

**యువత భవిష్యత్తుకు బలమైన పునాది:**

"విద్యాభివృద్ధే యువత భవిష్యత్తుకు బలమైన పునాది" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఫార్మాస్యూటికల్ విద్యకు దేశవ్యాప్తంగా పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా, ఈ కళాశాల అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉన్నత అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత అందోల్ నియోజకవర్గం విద్యా రంగంలో మరింత ప్రగతి సాధించడంతో పాటు రాష్ట్రంలో ప్రముఖ విద్యా కేంద్రంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతూ మంత్రి కృషిని అభినందిస్తున్నారు.

## ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉ ంచామన్నారు. డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణెలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపామన్నారు. ఃదేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు. 108 అంబులెన్స్‌లను 24 గంటలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. న్ఫెక్షన్ కంట్రోల్ ప్రోటోకాల్స్ కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులను ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్య రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

**పట్టుదలతో ముందుకు సాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరు : టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్;: దివ్యాంగుల సంక్షేమం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం



ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి,తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలు దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 30 మందికి స్కూటీలు, 15 మంది లబ్ధిదారులకు బ్యాటరీ వీల్ చైర్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు కూడా ప్రభుత్వ సేవలు సులభంగా పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టుదల, మనోధైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారని కొనియాడారు. లక్ష్య సాధనకు కృషి, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని చెప్పారు. దివ్యాంగులు తమలో ఉన్న ప్రతిభను వెలికితీసుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను స్టాఫ్ నర్స్‌గా పనిచేసిన రోజుల్లో లెప్రసీ వార్డులో సేవలు అందించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, చేసే పనిలో సేవాభావం, నిబద్ధత ఉంటేనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం జిల్లా సంక్షేమ శాఖ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. వారికి అత్యుత్తమ సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు, షఫీ, నర్సింలు, రాయకోటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు పెరోల్‌పై బయటకు దేరాబాబా

న్యూఢిల్లీ,మే 26 (ప్రజాజ్యోతి): అత్యాచార కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ అలియాస్ డేరా బాబా మరోసారి 30 రోజుల పెరోల్‌పై విడుదలయ్యారు. హరియాణాలోని సునారియా జైలు నుంచి మంగళవారం బయటకు వచ్చారు. 2017లో శిక్ష పడిన తర్వాత ఆయనకు 16వసారి పెరోల్ లభించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన శిష్యురాళ్లు ఇద్దరిపై అత్యాచారానికి ఒడిగట్టిన నేరానికి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ మరోసారి పెరోల్‌పై విడుదలయ్యారు. 2017లో అతడికి శిక్ష పడిన నాటినుంచి పెరోల్‌పై తాత్కాలికంగా విడుదలవడం ఇది 16వ సారి. శిక్ష అనుభవిస్తున్న గత 9 ఏళ్లలో 400 రోజులకు పైగా అతడు జైలు బయటే గడిపాడు. ప్రస్తుత పెరోల్ కాలంలో డేరా బాబా సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయంలోనే ఉంటారని న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 2002లో ఒక జర్నలిస్టు హత్య కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు డేరా బాబాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా.. ఏడేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967